జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 08 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 122 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:58 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

**బ్రిక్స్ దేశాలపై అదనంగా పదిశాతం విధింపు**

వాషింగ్టన్,జూలలై7(ప్రజాజ్యోతి): వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు.

మిగతా1 2లో..

## ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

**పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని విచారణలో వెల్లడించిన తహవ్వుర్ రాణా?**

న్యూఢిల్లీ,జూలై7(ప్రజాజ్యోతి): ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు

మిగతా 2లో..

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

**పేర్లను ప్రకటించిన పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి

మిగతా 12 లో..

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను

మిగతా 12 లో..

## ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి

**క్రీడా వసతులకు నిధులు కేటాయించండి**

**కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సీఎం వినతి**

**ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం రేవంత్**



న్యూఢిల్లీ,జూలై7(ప్రజాజ్యోతి): ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్,

మిగతా 2 లో..

## అబద్దాలతో సీఎం కాలక్షేపం

**ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం**

- ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్




హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

మిగతా 2 లో..

## తెలంగాణ కేసీఆర్ జాగీరా!?

**ఎందుకీ అహంకారం అంటూ బండి ప్రశ్న**

**మీడియాపై దాడిచేస్తే సహించమని హెచ్చరిక**



జగిత్యాల,జూలై7(ప్రజాజ్యోతి): తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై

మిగతా 2 లో..

## మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమా

**ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు**

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ

మిగతా 2 లో..

## దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

**పలువురు ఎ సంతకాల సేకరణ దలైలామా 90వ పుట్టిన రోజు వేడుకలు ప్రధాని శుభాకాంక్షలపై చైనా అభ్యంతరం**

న్యూఢిల్లీ,జూలై7(ప్రజాజ్యోతి): దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది

మిగతా 12 లో..

## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

**అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర**



హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో

మిగతా 2 లో..




# సంపాదకీయం

## మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కోతులు వస్తాయని కొత్త సిద్ధాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉ ద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్ధతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషధ మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో విరవిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

## ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

మొదటిపేజీ తరువాయి..

తహవ్వుర్ హుస్సేన్ రాణా నేరాంగీకరణ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే వెల్లడించింది. ఢిల్లీలోని తీహార్ జైలులో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు- సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు- కూడా అంగీకరించినట్లు- సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేథం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు- సాగిన నరమేథంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు.

## మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమా

మొదటిపేజీ తరువాయి..

చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ది శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది. ప్రమాదవశాత్తూ మరణించిన ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉ ంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ఎస్‌హెచ్‌జీలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు- పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..



వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు- గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.

ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు-లో ఉ ండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..

బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు అని ట్రంప్ స్పష్టంచేశారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలతో జతకట్టే దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధించనున్నట్లు- ట్రంప్ ప్రకటించాడు. అమెరికన్ వ్యతిరేక విధానాలతో జతకట్టే ఏ దేశానికైనా అదనంగా 10శాతం సుంకం విధించబడుతుంది. ఈ విధానానికి ఎటువంటి మినహాయింపులు ఉండవని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్న ట్రంప్ అమెరికన్ వ్యతిరేక విధానాలు ఏమిటన్నవి వివరించలేదు. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలు 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో దాని సభ్యులు, భాగస్వాములు మరియు అవుట్‌రీచ్ ఆహ్వానితులు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచక్షణారహిత దిగుమతి సుంకాలను బ్రిక్స్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ కూటమి 2009లో జరిగిన దాని మొదటి శిఖరాగ్ర సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారతదేశం మరియు చైనాలున్నాయి. తరువాత ఈ కూటమి దక్షిణాఫ్రికాను చేర్చుకుంది. గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్,

# తెలంగాణ కేసీఆర్ జాగీరా!?

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉ న్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉ ద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉ ందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# అబద్ధాలతో సీఎం కాలక్షేపం

మొదటిపేజీ తరువాయి..

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు.

# ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి

మొదటిపేజీ తరువాయి..

మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచరల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ-లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు- తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఇకపోతే మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

## అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపులా?

హైదరాబాద్,జూలై7(ప్రజాజ్యోతి): పాతనగరంలోని సల్కం చెరువు భూమిలో మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమంగా నిర్మించిన కళాశాల భవనానికి హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఒక న్యాయం పేదలకు మరో న్యాయమా? అని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కళాశాల నిర్మించిన విషయం వాస్తవమేనని, అయితే అందులో పది వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమని ప్రభుత్వం చెప్పడం విస్మయం కలిగిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వేలాది మంది పేదలు, చెరువు శిఖం భూములను పేద, మధ్య తరగతి ప్రజలు సంపాదించిందంతా పోసి ఖరీదు చేస్తే, వారి ఇండ్లను ఎందుకు కూల్చి వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ మార్క్ పాలన అని ఆయన ప్రశ్నించారు. చెరువు భూమిలో భవనాన్ని నిర్మించినందున వేరే భవనానికి కళాశాలను మార్చుకోవాలని సూచన ఎందుకు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదల విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు అక్బరుద్దీన్ అక్రమ భవనాన్ని కూల్చేందుకు రంగంలోకి ఎందుకు దిగడం లేదని ఆయన నిలదీశారు. అందరికీ ఒకే న్యాయం అందిస్తే అక్బరుద్దీన్‌కు చెందిన కళాశాల భవనాన్ని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ప్రభుత్వ భూములు కబ్జా చేసినా, అనుచరులు దాదాగిరి చేసినా, చివరకు విద్యుత్తు బిల్లులు చెల్లించకపోయినా, తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే తామే రంగంలోకి దిగి కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు.

**LOST OF DOCUMENTS**

I, Kembasaram Mallesh S/o. Thammaiah, R/o. 7-7-110, Goutham Nagar, Ferozguda, Balanagar, HAL Post, Medchal Dist - 500042.This notice is hereby given to caution the general public that the above said has misplaced, untraceable/lost the original sale deeds mentioned below..

(1) I state that I am the purchaser of the Agriculture land in Survey No.87/A/1, Extent Ac-00-22Guntas, and Survey No.87/A/2, Extent Ac-00-22 Guntas, total admeasuring Ac-1-04 Guntas, situated at Konapur Village, Ramayampet Mandal, Medak District, having purchased thesame vide registered Sale Deed bearing Document No.3198 of 2014, Book-I, Dated:-24-11-2014,registered in the office of the S.R.O. Ramayampet, Medak District.

(2) I state that I am the purchaser of the Agriculture land in Survey No.289/5, Extent Ac-00-19Guntas, and Survey No.290/1, Extent Ac-3-01 Guntas, total admeasuring Ac-3-20 Guntas, Situatedat Pitlam Village and Mandal, Kamareddy District, having purchased the same vide registered Sale Deed bearing Document No.4826 of 2015, Book-I, Dated:-29-12-2015, registeredin the office of the S.R.O. Banswada, Kamareddy District.I hereby produce the same for obtaining certified copies. The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner and any transaction in respect of the above said lost document is void and shall not bind us. If anyone found may handover the documents to the undermentioned.

From:**Kembasaram Mallesh**
S/o. Thammaiah, R/o. 7-7-110,
Goutham Nagar, Ferozguda,
Balanagar, Medchal Dist -
500042.**(M): 85003 32988**

**LOST OF DOCUMENTS**

I, MOHAMMED MASOOD HUSSAIN S/o Late MOHAMMED HUSSAIN age about 64 years occ: Business H.No. 17-36, R/o, Gandhi Chowk (M) Pargi Vikarabad District, Pin code: 501501, Aadhar Card No: 2160 3318 5528. Do hereby solemnly affirm and state on oath as follows.

It submitted that and declared that while I was travelling on my bike, and on my bike I was kept all those other documents and in that bag having the my original registred documents of my shatter vide registered bearing No. 2306/1992, and hold it on my bike stand, and I saw and shock while I was seeing that the whole bag was is not there, this incidient was occured on dated: 01-07-2025, while I was travel from my home to pargi depot, when I reached the Pargi depot there is no documents was present on my bike stand, and those documents which was gone I know surely it was missed nearby Pargi bus depot, for the missing of my house original registered documents, and at that time only I was searching here and there but in vain.

For that I am requesting to the Pargi SHO, may kindly help me in this issue, and take the time for to search my above said document, if found kindly handed over to me, for that I will thankful to the concern authorities.

The contents of the affidavit are true and correct to the best of my knowledge and belief, if anything found false I will be held responsible, subsequently I'am requesting to concern SHO Pargi to search my original registered document of my house, in the interest of justice and equity otherwise I will put to irreparable loss and hard.

# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి - కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 7, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్క రించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశా నికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ , ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

- ప్రభుత్వ పథకాలను ప్రజల గడప గడపకు తీసుకెళ్ళండి
- బీజేపీ, బిఆర్ఎస్‌ల అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టండి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ జూలై 7 (ప్రజాజ్యోతి) :** పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల గడపకు చేరేలా విస్తృత ప్రచారంచేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో ఆర్‌ఆర్ఎస్ ఫంక్షన్ హాలులో జన్నారం, దస్తురాబాద్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బిఆర్ఎస్ 10ఏళ్ళ పాటు అధికారంలో ఉండి ప్రజలకు చేసిన అభివృద్ధి గోరంత, చెప్పేదేమో కొండతా అని, ప్రజలెవరూ ఆసత్య ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. గత ప్రభుత్వ హయంలో కేసీఆర్ చేసిన పాపం వల్లే నేడు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. అందరికీ రేషన్ కార్డులు అందించి ఉంటే నేడు రైతులకు 2లక్షల వరకు రుణమాఫీ అయ్యేదని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం యూరియా సరైన రీతిలో సప్లై చేయకుండా కొరతను సృష్టించి రైతులకు తీవ్రం అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు ఆరోగ్య భీమా, గ్యాస్సబ్సిడీ,మహిళలకు వడ్డీ లేని రుణాలు, గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనుల ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. అటవీ శాఖ మొత్తం కేంద్ర ప్రభుత్వ హాయంలో ఉందని గుర్తించాలని అన్నారు ఈ ప్రాంతంలో మత కల్లోలాలను సృష్టించే ప్రయత్నం చేస్తే సహించ బోనని తేల్చి చెప్పారు. భారత దేశం భిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని, మత విద్వేషాలను రెచ్చగొట్టే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బీజేపీ పార్టీలో ఉన్న యువత న్యాయం వైపు నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం, దస్తురాబాద్ మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కార్పొరేట్ కాలేజీల్లో 5 గురు మండల విద్యార్థుల ఎంపిక



**ఖానాపూర్ జూలై 7 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్,కరీంనగర్ కార్పొరేట్ కాలేజీల్లో ఐదుగురు ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు తెలిపారు. ఈ ఏడాది 10వ తరగతి పూర్తి చేసిన మైస నందిని,సముద్రాల స్నిగ్ధ,మైలారపు హర్షిణి,కొట్టే హర్షవర్ధన్,గుమ్ముల చరణ్ లు ప్రతిభ కనబర్చి సీటు పొందారని వివరించారు. కాగా బాసర ఐఐఐ టి లో సీటు పొందిన 9 మంది విద్యార్థులకు అదనంగా వీరు సాధించారు. ఈ సందర్భంగా సీటు పొందిన 14 మంది విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 7, (ప్రజాజ్యోతి) :** సోమవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం కేంద్రాన్ని నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని అన్ని రిజిస్టర్లు, భద్రతా ప్రమాణాలను ఆమె సమీక్షించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గోదాం భద్రత నిరంతరంగా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం గోదాం ప్రాంగణంలో వనమహోత్స వంలో భాగంగా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, సిబ్బంది రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## మస్కాపూర్ హైస్కూల్‌లో వనమహోత్సవం



**ఖానాపూర్ జూలై 7 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశా లలో సోమవారం వనమహిత్సవం సందర్భంగా పాఠశా లలో మొక్కలు నాటారు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలంటే మొక్కలు నాటి చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలన్నారు. ప్రతి విద్యార్థి ఇంటిలో ఒక మొక్కను అమ్మతో కలసి నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,జాడి శ్రీనివాస్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, బాదోల్ల రవికు మార్, రాపర్తి కిషన్ ప్రసాద్, విజయ్ కుమార్, జోగ్దండ్ లక్ష్మణ్ రావు, దొమ్మాట శోభారాణి, పడాల దీప్తి, చందన, సయ్యద్ ఫరాజ్, మహ్మద్ షఫీ, పుప్పాల స్వప్న, గంగా ధర్, సృజన, ఝాన్సీరాణి, ప్రకాష్,రమేష్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో వెలగాలి

## వన మహోత్సవంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ జూలై 7 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం పచ్చదనంగా వెలగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీసుకున్న వన మహోత్సవంలో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఉట్నూర్ మండల కేంద్రంలోని టీటీడబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో చెట్ల మొక్కల ను నాటారు కార్యక్రమంలో భాగంగా అధికారులు ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు సైతం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచే లక్ష్యంతో పాటు అటవీ విస్తీర్ణాన్నీ పెంచి, పర్యావరణ స్థిరత్వాన్ని అందించడానికి చెట్లను నాటడం జరుగుతుందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలంటే చెట్లు చాలా ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల చుట్టూ మొక్కలను నాటాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ,ప్రవేటు కార్యాలయాల,పాఠశాల ఆవరణలో రకరకాల మొక్కలను నాటాలని ఆదేశించారు విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**లక్ష్మణ చాంద, జూలై 7 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మండలంలోని బోరిగాం గ్రామంలోని బస్టాండ్ వెనకాల గల 3 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించగా కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు రాత్రికి రాత్రే ప్రకృతి వనం లోని చెట్లను తొలగించి కబ్జాకు పాల్పడడంతో ఎమ్మెల్యే అధికారులను ఆదేశించి కబ్జాకు పాల్పడ్డ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, అయిండ్ల భూపాల్ రెడ్డి, బీజే పీ మండల కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, మాజీ ఎంపీ టీసీలు ఓస రాజు, సురేష్, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, అట్ల రాంరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ తాహసీల్ కార్యాలయంలో ప్రజావాణి




**ఖానాపూర్ జూలై 7(ప్రజాజ్యోతి) :** ప్రతి సోమవారం నిర్మల్ జిల్లాలో జరిగే కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మండల తాసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ఆయా కార్యాలయాల్లో ప్రజావాణి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొంటారు అయితే ఖానాపూర్ లో సోమవారం కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదుల్లో తమ ప్రాంతానికి చెందిన సమస్యలు ఉంటే స్పందించేందుకు ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావు పంచాయతీరాజ్ జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ సర్జిస్తోపాటు పలువురు మండల స్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు ఖానాపూర్ మండలం కు సంబంధించిన జిల్లా ప్రజా ఫిర్యాదుల్లో సమస్యలేవీ కలెక్టర్ తో పాటు జిల్లా అధికారుల ద్వారా తమకు వీడియో కాన్ఫరెన్స్ లో కలగలేదని ఎమ్మార్వో సుజాత తెలిపారు.

## పెద్దకర్మ తేరివి కార్యక్రమంలో పాల్గొన్న గజానంద్ నాయక్



**నార్నూర్ జులై 07(ప్రజా జ్యోతి) :** మండలంలోని మహాగావ్ గ్రామానికి చెందిన స్వర్గీయ రాథోడ్ పోరిబాయి పెద్దకర్మ కార్యక్రమంలో జసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, దిగంబర్, మాజీ సర్పంచులు రాథోడ్ రాజు నాయక్, యశ్వంత్ రావు, రాథోడ్ విష్ణు, చౌహాన్ యశ్వంత్ రావు, పవర్ దేవిదాస్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ సుభాష్ రాథోడ్ డైరెక్టర్ జాదవ్ కైలాస్, మాజీ వైస్ ఎంపీపీ సకారం, గులాబ్ మహారాజ్, ఈశ్వర్ దాస్, రోహిదాస్, దేవదాస్, రాజేశ్వర్, నాయక్, కరోబారి, డావు, కుమారులు రాథోడ్ మధుకర్, రాథోడ్ విష్ణు, రాథోడ్ భారత్,రాథోడ్ వసంత్ రావ్, హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ సంతోష్,రాథోడ్ గోవింద్ రావ్ మరియు కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం - నాటికకు వర్ష వాస్

- కార్యక్రమానికిలకు ఆహ్వానం




**వాంకిడి,జులై 07( ప్రజా జ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలో ఈ నెల 10 న నిర్వహించే బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటిక కు హాజరు కావాలని వాంకిడి తహసీల్దార్,కవిత,సి ఐ సత్యనారాయణ, ఎస్ ఐ ప్రశాంత్ లను ఆహ్వానించడం జరిగింది. బుద్ధిని శాంతి మార్గాన్ని ఈ ప్రపంచానికి కళ్లకు కట్టినట్టుగా చూపించడానికి బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటికను ముండే ప్రసాద్ ఫంక్షన్ హాల్ లో ఉచితంగా ప్రదర్శించ పడుతుందని భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ యువజన మరియు సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమత సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా హైదరాబాద్ నుండి మాజీ డిజిపి ఆంజ నేయ రెడ్డి, లతారాజ ఫౌండేషన్, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ చైర్మెన్ కే.కే రాజా,భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు, తోపాటు మరికొంత మంది హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సంఘం అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, వర్ష వాస్ కమిటీ అధ్యక్షులు పాండుజి జాడే, సంఘం నాయకులు రోషన్ ఉప్రే, ప్రతాప్, మనోజ్, జయరాం, దుర్గం దీపక్, స్వాగత్, మారుతి, ఇంద్రజిత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు



**బెల్లంపల్లి, జూలై 07 (ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో ధర్మారావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజమౌళి సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి విలేజ్ జనరల్ సెక్రెటరీ కాటిక వరం ఉడతల రాజయ్య కసాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు సంబరాలు



**బెల్లంపల్లి, జూలై 07 (ప్రజా జ్యోతి) :** ఆషాడ మాసం సంద ర్భంగా వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో సోమవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గోరింటాకు సంబరాలు ఆడ పడుచులకు మన సారే కార్య క్రమం నిర్వహించారు రెబ్బెన తాండూర్ మండలాల వాసవి క్లబ్ సభ్యులు మహిళా మణులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ క్లబ్ ఆధ్వర్యంలో ఆడపడుచుకు మనసారే కార్యక్రమం ద్వారా పసుపు కుంకుమ గాజులు పూలు పండ్లు చీర జాకెట్ ఇచ్చారు అనంతరం గోరింటాకు సంబరా లలో మహిళలు పాల్గొని గోరింటాకును దంచి ఒకరికొకరు పెట్టుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవియన్ గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్‌కే సంతోష్ కుమార్ డిస్ట్రిక్ట్ కార్పొరేట్ వైస్ చైర్మన్ క్లబ్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్ కోశాధికారి రాచకొండ మహేష్ కేశెట్టి సువర్ణ మైలారపు అక్షయ బోనగిరి కవిత కల్పన రమాదేవి హేమలత శోభ విజయలక్ష్మి ఇందిరమ్మ మాధురి సువర్ణ సునీత వాణి స్వప్న సమత సంగీత మాళవిక ఉమాదేవి సాయి ప్రసన్న లక్ష్మి భావన పద్మ సంతోషిని సాయి కృప తదితరులు పాల్గొన్నారు.

## అలంకార ప్రాయంగా వాంకిడి ఆర్టీసీ బస్టాండ్




**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జులై 07 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నేటికి కూడా అలం కారప్రాయంగానే దర్శనమిస్తున్న దృశ్యం ప్రజల అవసరాల కోసం ప్రజా శ్రేయస్సు కోసం నిర్మాణం చేపట్టిన ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగ ణము నేటికి కూడా అలంకార ప్రాయంగానే దర్శనమిస్తున్న జిల్లా ఆర్టీసీ అధికారులు వాంకిడి ఆర్టీసీ బస్టాండ్ ను పునర్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు నేషనల్ హైవే అథారిటీ జాతీయ రహదారి నిర్మాణంలో బస్టాండుకు వెళ్లాల్సిన రహదారి ఏర్పాటు చేసి మండల వాసులకు ఆర్టీసీ బస్టాండ్ సేవలందే విధంగా చూడాలని కోరిన స్థానికులు.


## ప్రజావాణికి హాజరు కానీ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**దండేపల్లి, ప్రజాజ్యోతి :** ప్రజావాణికి హాజరు కానీ అధికారులపై చర్యలు తీసుకోవాలని అల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘము జిల్లా కో కన్వీనర్ కొల్లూరి రవికుమార్ అన్నారు. సోమవారం దండేపల్లి తహసీల్దార్ రోహిత్ దేశముఖ్ పాండే కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు మండల స్థాయి అధికారుల సమయపాలన పాటించడం లేదని ప్రజా పిర్యాదువిభాగానికి హాజరు అవడం లేదని ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వున్నా చందంగా సమస్యలు పరిష్కారం అవ్వడం లేదని అదేవిదంగా సివిల్ రైట్స్ నామమాత్రంగా నిర్వహించడం బాధాకరం అని అసమావేశానికి సంబంధిత అధికారులు హాజరు కాకుండా దిగువ స్థాయి అధికారులు హాజరై హక్కులను భంగం చేస్తున్నారని రానున్న రోజుల్లో అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలన్నారు . ఈకార్యక్రమంలో మండలం అధ్యక్షుడు జిల్లాపెల్లి. రాజశేఖర్, కార్యదర్శి దుట. సాయికుమార్ సంఘ మార్గ నిర్దేశకులుఅక్కల. సురేష్ మండల నాయకులు గారిగే మురళి,కొల్లూరిరమేష్,ఉపారపు లక్ష్మన్, జిల్లాపెల్లిదుర్గాప్రసాద్, న్యాతారి కిరన్,ఆవుల సురేష్, బంటి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ జాన్సన్ నాయక్

- నిరుద్యోగ యువతకు 60 కంపెనీలలో 12న భారీ జాబ్ మేళా



**ఖానాపూర్ జులై 7 (ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ యువతీ యువతుల కోసం నిర్మల్ జిల్లా ఖానాపూర్ టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బుక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు 60 కంపెనీలకు పైగా ప్రైవేట్ సెక్టార్‌లో 1వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు జరుగుతుందన్నారు ఈ మేరకు అసక్తి గల యువతి యువకులు స్థానిక ఎ ఏం కే ఫంక్షన్ హాల్ లో జరిగే జాబ్ మేళా కోసం ఎస్ ఎస్ సి, ఇంటర్,డిప్లమా ఐటిఐ బీటెక్ డిగ్రీ పీజీ యువతీ యువకులు అరులు కాగా ఖానాపూర్ పట్టణంలో గల భూక్య జాన్సన్ నాయక్ క్యాంప్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జాన్సన్ నాయక్ కోరారు ఈ మేరకు 95811 70030, 8897 77734 సెల్ నెంబర్లకు సంప్రదించి పూర్తి వివరాలను క్యాంపు కార్యాలయంలో అందించాలని పట్టణ అధ్యక్షులు గౌరీకర్ రాజు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే డా రాజేష్ రెడ్డి




**నాగర్ కర్నూల్ : జులై 07 ప్రజా జ్యోతి** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని 13వ,వార్డ్ లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకుఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి భూమి పూజచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నివాస అవసరాలను తీర్చే దిశగా రాష్ట్ర రేవంత్ రెడ్డి చేపట్టిన సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శ్రీనువాసులు, నిజాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ శేఖర్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి, జులై 07 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉ ఒదన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం.. మహాదానం..



**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన అత్తె శి ఉమారాణి కుమారుడు విజయ్ కుమార్ విద్య శ్రీ వంశస్థులు వీరన్న కుమార్తె సాయి వర్ధిక సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ప్రతి వారము భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అనవాతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ సిబ్బంది వారు పాల్గొన్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్- తెలంగాణను సద్వినియోగం చేసుకోవాలి

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జులై 07 (ప్రజా జ్యోతి):** యువత %ఙజుఙ% (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్– తెలంగాణ) ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన %ఙజుఙ% ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్ తో కలిసి డీట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చదువుకున్న యువత తమ చదువు, నైపుణ్యానికి సంబంధించిన ఉద్యోగం ఎక్కడ దొరుకుతుందో తెలియక నిరుద్యోగులుగా మిగిలిపోతుంటారని, అదే సమయంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతులు ఎక్కడున్నారో వెతికి పట్టుకోవడంలో వారికి ఇబ్బందులు ఉంటాయన్నారు. అందువల్లనే ఈ సమస్యను తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగికి, పారిశ్రామిక వేత్తలకు మధ్య వారధిగా ఎ.ఐ. సాంకేతికతతో %ఙజుఙ% ను రూపొందించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువత అందరూ %ఙజుఙ% లో లాగిన్ అయి గుర్తింపు కార్డు పొందాలని తద్వారా రానున్న 5 సంవత్సరాల్లో వనపర్తి జిల్లాలోని 10 వేల మందికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ద్వారా, రాష్ట్రంలోని యువతకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి ఉపాధిని పెంపొందించడం ద్వారా వారిని శక్తివంతం చేయడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్– తెలంగాణ (%ఙజుఙ%) ను తీసుకువచ్చిందన్నారు. ఈ వినూత్న %ఙూ×%- ఆధారిత ఆన్లైన్ ప్లాట్ఫామ్ ఉద్యోగార్థులకు, యజమానులకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తుంది. యువత యొక్క ప్రత్యేక నైపుణ్యాలకు అనుగుణంగా జాబ్ మ్యాచింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. %ఙజుఙ% రెజ్యూమ్ ల తయారీలో ఉద్యోగార్థులకు మార్గనిర్దేశం చేస్తుంది. %ఙజుఙ%ఉద్యోగార్థుల విద్యా ప్రయాణాల ఆధారంగా ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్లను అందిస్తుంది. అదనంగా, ఇది అందుబాటులో ఉన్న ఇంటర్న్ షిప్, అప్రెంటిస్షిప్ అవకాశాలను హైలైట్ చేస్తుంది. యువకులు వారి రంగాలలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం సులభం చేస్తుంది. %ఙజుఙ% ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది మరియు జాబ్ మేళాలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణలో ఒక శక్తివంతమైన ఉద్యోగ మార్కెట్ ను సృష్టిస్తుంది. యువత నైపుణ్యాలను పెంపొందించుకొనుట %ఙజుఙ% ఉద్యోగ అవకాశాలతో వ్యక్తులను కనెక్ట్ చేయడమే కాకుండా నైపుణ్య అభివృద్ధికి విలువైన వనరులను కూడా అందిస్తుంది. నైపుణ్య అంతరాలను ట్రాక్ చేయడంలో ప్లాట్ఫామ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది నైపుణ్య శిక్షణ కోర్సుల సమగ్ర వివరాలను అందించడానికి ఉద్యోగార్థులకు సహాయపడుతుంది, పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా వారి సామర్థ్యాలను అప్గ్రేడ్ చేయడానికి వినియోగదారులకు సహాయపడుతుంది. %ఙజుఙ% ప్లాట్ఫారమ్ వెబ్సైట్, ఆండ్రాయిడ్ మరియు %ఖూ% అప్లికేషన్ల ద్వారా యాక్సెస్ చేయవచ్చు. ఎన్రోల్మెంట్, జాబ్ పోస్టింగ్స్, జాబ్ అలర్ట్స్, హెచ్ ఆర్ లతో చాట్ చేయడం, ఇంటర్వ్యూలు వంటి ఇతర ఫీచర్లతో సహా ప్రక్రియ అంతటా ఉద్యోగ అన్వేషకులకు, యజమానులకు ప్లాట్ఫామ్ వలె సహాయం చేస్తుంది. %ఙజుఙ% ద్వారా, తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన, ఉపాధి కల్పించగల డైనమిక్ వర్క్ ఫోర్సును ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. %ఙజుఙ%ని సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన అధికారులను అంటే పరిశ్రమల శాఖ, సాంకేతిక విద్యాశాఖ, కళాశాల విద్యాశాఖ, ఉపాధి %ఉ%శిక్షణ విభాగం, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్‌సహకారంతో %ఙజుఙ% వింగ్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ..



**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని చిన్న రాజమూరు గ్రామంలో సోమవారము ఇందిరమ్మ కొరకై గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ యాదవ్ ముగ్గు పోసి భూమి పూజ చేశారు. నిర్మాణం పనులు త్వరగా పూర్తి అయ్యేవిధంగా తెలుసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు గోపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలకు కార్యకర్తలకు సిద్ధంగా ఉండాలి.. మాజీ ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** త్వరలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల కోసం కార్యకర్తలు ఇప్పటినుండే సిద్ధంగా ఉండాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. సోమవారం అన్న సాగర్ గ్రామంలో కొత్తకోట మండల బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల కోసం గ్రామాలలో ఇప్పటినుంచి సిద్ధంగా ఉండాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి మాత్రం శూన్యమని అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని దాని గురించి ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కార్యకర్తలకు నాయకులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైనది వచ్చే ఎన్నికల్లో ప్రజలు పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. ఈ సంవత్సరంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు కార్మిక వర్గం పై పెను భారం

## 282 జీవో కాపీని దగ్ధం చేసిన సిఐటియు- టియుసిఐ జిల్లా నాయకులు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 07 జులై ( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతున్నట్లు శనివారం రోజు జీవో నెంబర్ 282 ను విడుదల చేసింది .దీన్ని నిరసిస్తూ సిఐటియు టియుసిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ లో సోమవారం రోజు జీ.ఓ. కాపీని దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ టియుసిఐ జిల్లా నాయకులు నర్సింహ మాట్లాడారు పని గంటల పెంపు కార్పోరేట్లకే లాభమని .శ్రామికవర్గం రెక్కల కష్టం ఇంకా పిండుకొని లాభాల పంటలను పండించుకునేందుకే నేడు పాలకులు జీవో నెంబరు 282 ను తీసుకోనివచ్చిందన్నారు. మొన్న గుజరాత్ లో నిన్న కర్ణాటకలో నేడు తెలంగాణలో పని గంటలు పెంచుతున్నట్లు జీవో లను విడుదల చేయడం చూస్తే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఏవైనా వారు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించడం జరుగుతున్న దానికి ఇది నిదర్శనం అని అన్నారు. కార్మిక వర్గం హక్కుల కోసం కార్మిక వర్గం ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశమంతా పని గంటలు పెంచేందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటల పెంపు 282 జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకులు కెంచె నారాయణ మట్లాడారు. కార్మికులకు పని భారం పెంచే జీ ఓ మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు హనుమంతు శ్యామ్ దయానంద్ ఆశ యూనియన్ నాయకులు శ్రీదేవి, అనురాధ, రమాదేవి, నవనీత, పద్మ పాల్గొన్నారు

## కార్మికులసమ్మెను జయప్రదం చేయాలని మోటార్ సైకిల్ ర్యాలీ



**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** ఈనెల9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల కోరుతూ సోమవారం కార్మికులు మున్సిపల్ కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకొని పెట్టుబడి దారులకు ప్రయోజనం చేకూరాలని కార్మికులు పోరాటం చేసి సాధించు కున్న 29రకాల చట్టాలను రద్దు చేసి 4కోడ్ గా విభజన చేసి అమలు చేయాలని అనుకుంటుంది దీనికి వ్య తి రేకంగా అన్ని కేంద్ర కార్మికసంఘాలు సమ్మె కు పిలుపు నిచ్చాయి అందులో భాగంగా భవననిర్మాణ కార్మికుల కు నష్టం చేసే సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే వివిధ రకాల ఆర్థిక సహాయాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవ్వనున్నది దీనికి నిరసన గా మేము కూడా సమ్మెలో పాల్గొంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. వేణుగోపాల్. కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

## తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామిని

# దర్శించుకున్న రాజ్ కుమార్ రెడ్డి





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జులై 07 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేట్ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి శివాజీనగర్ నుండి బహార్ పేట వరకు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో దారి పొడవున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వాహకులు తన దృష్టికి తీసుకవచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, సందుకుమార్, నాగరావు, కృష్ణ యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మఖ్తల్ మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం

- మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 07 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలో పశు సంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సోమవారం పెద్ద ఎత్తున ప్రారంభమైనట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మఖ్తల్ మున్సిపాలిటీకి 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సోమవారం వరకు దాదాపుగా అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ముగ్గుపోసుకుని సంబంధిత అధికారులు ఆయా వార్డుల నాయకుల సమక్షంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా తమకు ఎలాంటి ఇంటికి సంబంధించి లబ్ది చేకూరలేదని. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని..తిరిగి తాజాగా సీఎం రేవంత్ రెడ్డి%ఉ% గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో పశుసంవర్ధక పాడి క్రీడా యోజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు పెద్ద ఎత్తున మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినందుకు జీవితాంతం తాము రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుల నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, వి. వెంకటేష్ (టీవీ9),శాలంబిన్ ఉమర్,వాకిటి శ్యామ్,వాకిటి హనుమంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్,ఫయాజ్ కల్లూరి గోవర్ధన్, గుంతటి శివకుమార్, కొండయ్య, రమేష్ హొసింగ్ డిఈ హరికృష్ణ,ఏఈ వినయ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డ్ ఆఫీసర్స్,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు%ఉ% మున్సిపల్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకద్ర కు జడ్జి రాక..



**దేవరకద్ర జులై 7 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో నూతనంగా కోర్టు మంజూరు అయినందుకు అందుకుగాను పాత ఎంపీడీవో కార్యాల యమును పరిశీలన చేయడానికి జిల్లా జడ్జి మంగళవారం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. అందుకోసం పాత ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, అర్బ్యూవస్ ఏ ఈ కీర్తి, దగ్గర ఉండి సోమవారము సిబ్బంది ద్వారా పరిశుభ్రత చేయి స్తున్నారు. కార్యాలయంలో చెత్తాచెదారం లేకుండా ఉండేందుకు శుభ్రం చేయుస్తున్నారు.

# పంచకుండాత్మక చండి కుబేర పాశుపత యాగం



- తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ
- ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో
- మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి జులై 7 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ. సోమవారం రోజున హన్మకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా సమావేశం జరిగిందని ఇట్టి సమావేశంలో దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంచకుండాత్మక చండి, కుబేర పాశుపత యాగం విశ్వావసు నామ సంవత్సరం ఆషాడమాసం తేది 14,07, 2025 సోమవారం నుండి,16,07,2025 బుధవారం వరకు మూడు రోజులు తుల్జాభవన్, ధర్మశాల, కాచిగూడ హైదరాబాద్ లో నిర్వహించడం గురించి మాట్లాడుకోవడం జరిగింది, అలాగే హన్మకొండ జిల్లా దూప దీప నైవేద్య అర్చకులు అందరూ పంచకుండాత్మక చండి, కుబేర పాశుపత యాగం కార్యక్రమంలో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ లోక కళ్యాణార్థం ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని సకాలంలో వర్షాలు కురవాలని రాష్ట్రం లోని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యం అష్టైశ్వర్యాలతో ఉండాలని సదుద్దేశంతో దూపదీప నైవేద్యం అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, జిల్లా అధ్యక్షులు గణేష్ సిద్ధాంతి పిలుపుమేరకు హన్మకొండ జిల్లా అర్చకులందరూ ఇట్టి సమావేశంలో హాజరయ్యారు అందరు కూడా సానుకూలంగా స్పందించి దూప దీప నైవేద్య అర్చక సంఘం తరపున చేపట్టిన పంచకుండాత్మక చండి, కుబేర పాశుపత యాగం దిగ్విజయంగా జరపడానికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని హన్మకొండ జిల్లా దూప దీప నైవేద్య సంఘం నుండి అధ్యక్షులు కార్యదర్శులు అర్చకులు అందరూ ముక్తకంఠంతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు, సిద్ధాంతి గణేష్, కార్యదర్శి ఆరుట్ల మాధవాచార్యులు, కోశాధికారి మల్లయ్య, సహాయ కార్యదర్శి సదానిరంజన్ సిద్ధాంతి ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

# రైతులపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

**ఎల్కతుర్తి జులై 7 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి యూరియా కేటాయింపులో కోత విధించడంపై ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తీవ్రంగా విమర్శించారు తెలంగాణ రైతాంగానికి ఏప్రిల్ మే జూన్ మూడు మాసాలకు గాను ఆరు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్ర ప్రభుత్వం కేటాయించాల్సి ఉండగా కేవలం 3లక్షల 75 వేల మెట్రిక్ టన్నులను మాత్రమే సరాఫరా చేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారు ఇంకా రెండు లక్షల 25వేల మెట్రిక్ టన్నులను కోత విధించడం వలన రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు అన్నారు ఇప్పటికే అప్పులు తెచ్చి పంటలు వేసిన రైతాంగం సరైన సమయంలో ఎరువులు వేయకపోతే పంట నష్టం




వాటిల్లుతుందని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు రానున్న మూడు నెలల్లో సైతం రైతులకు ఎరువుల కొరత సమస్య ఏర్పడితే ప్రభుత్వం సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడంలో విఫలమైతే రైతులకు పెట్టిన పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు చొరవ చూపాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా అయ్యేలా చూడాలి మన దేశానికి వెన్నెముక అయినా రైతన్నలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు..

# అంటరాని జాతికి ఆత్మ గౌరవం నేర్పిన నేత






- ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త
- వృద్ధులు, వితంతువు, వికలాంగుల పెన్షన్ ప్రదాత
- పేదలకు కడుపునిండా భోజనం అందాలంటే రేషన్ బియ్యం వాట పెంచాలని కొట్లాడిన నేత
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.
- ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ

**ఎల్కతుర్తి జులై 7 (ప్రజాజ్యోతి) :** పేదవాడికి కడుపు నిండా భోజనం అందాలంటే రేషన్‌కార్డు ద్వారా ఒక్కొక్కరికి 15 కిలోల నాణ్యమైన బియ్యం అందజేయాలని కొట్లాడిన నేత మందకృష్ణ మాదిగని కొని ఆడినారు ఎమ్మార్పీఎస్ సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 వసంతంలోకి చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి చింతలపల్లి గోపాల్ పూర్ వల్లభపూర్ తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ హాజరై జెండా ఆవిష్కరణలు చేశారు ఈ సందర్భంగా అంబాల రవీందర్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఏబిసిడి వర్గీకరణ పోరాట ఫలితంగా వర్గీకరణ సాధించుకున్న సంవత్సరముగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ పోరాటంతో పాటు రాష్ట్రంలో అనేక సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టి పోరాటా అనంతరం ఫలితాలు కూడా సబండ వర్గాలకు అందించిన జెండా ఎమ్మార్పీఎస్ జెండా అని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబం కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేసుకుంటున్నారు అంటే ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బుల పోరాట ఫలితంగా అవతరించిదే ఆరోగ్యశ్రీ పథకమని పేర్కొన్నారు రాష్ట్రంలో వికలాంగులను చిన్న చూపు చూస్తున్న సమాజంలో వారికి ఆత్మగౌరవంగా వారి కుటుంబాలకు వికలాంగులు భారం కాకుండా వారితో పాటు వితంతువులు వృద్ధులకు పెన్షన్ ఉద్యమం నడిపి నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పెంపుకు కారణం ఎమ్మార్పీఎస్ జెండా అని అన్నారు రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఏడ అన్యాయం జరిగిన వారి తరపున కలబడి నిలబడి పోరుచేసి న్యాయం జరిగే దాకా అండగా ఉంది ఎమ్మార్పీఎస్ జెండాని తెలిపారు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్.మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగతో పాటుగా మండల సీనియర్ నాయకులు మేకల రవీందర్ మాదిగ అంబాల సంపత్ మాదిగ మండల కో ఇన్చార్జి (మండల ప్రధాన కార్యదర్శి) అడ్డూరి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు గొల్లమండల చరణ్ మాదిగ అడ్డూరి నవీన్ మాదిగ మాజీ సర్పంచ్ అడ్డూరి కొమురయ్య, హింగే రాజేశ్వరరావు మాజీ ఎంపీటీసీ బొంకూరి కొమురయ్య బుస్సరి శివాజీ మాజీ వార్డ్ మెంబర్ హింగె రాజేశ్వరరావు, చిలుముల రమేష్, కరుణాకర్, మొండయ్య, కొమురయ్య, బాబు మజ్జు సుధాకర్ ఆనంద్ ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ రామంచ స్వామి, రవి, అశోక్, శనిగరపు వంశీ మాదిగ, ప్రధాన కార్యదర్శి బొంకూరి అశోక్ మాదిగ, కార్యదర్శి బొంకురి ప్రభాకర్ మాదిగ,ప్రచార కార్యదర్శి బొంకూరి ప్రశాంత్ మాదిగ, కోశాధికారి చుంచు ప్రవీణ్ మాదిగ, సంయుక్త కార్యదర్శి మైస ప్రశాంత్, గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు జూపాక సదానందం, పోగుల చిరంజీవి, జూపాక మధుకర్, మారెపల్లి సరోజన, జూపాక రమేష్, కుల పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనారు.

## స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను ఆవిష్కరించిన

# ఎస్సార్, అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 7 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో స్వాతంత్ర సమరోయోధులు భూక్య సింగ్యా నాయక్ సావిత్రమ్మ జ్ఞాపకర్థం వారి కుమారులు భూక్య విజయ్ కుమార్, భూక్య బిక్షం ఏర్పాటు చేసిన విగ్రహాలకు వారి వార్షికోత్సవం సందర్భంగా పూలమాల వేసి నివాళ్లు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు పెద్దగోళ్ళ రాజ్, సంకినేని ఎల్లస్వామి,



చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్, కుంట రాంబాబు, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మణ్, సామ్రాట్, గారే నరేష్ స్థానిక నాయకులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో

# పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి





టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి జూలై 7 ప్రజా జ్యోతి :** పాలకుర్తి మండల కేంద్రంలో ఎం పీటీసీ క్లస్టర్, గ్రామ కోఆర్డినేటర్ కమిటీ సమావేశం పాలకుర్తి మండల కేంద్రంలో రాయపర్తి మం దలం ఎం పీటీసీ క్లస్టర్ కమిటీ, గ్రామ కోఆర్డినేటర్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించబడింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా టీపీ సీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాల కుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే గ్రామ స్థాయిలో పని చేసే కార్యకర్తల నిబద్ధత అత్యంత కీలకం. ఎంపీటీసీలు, గ్రామ కోఆర్డినేటర్లు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, పార్టీ పట్ల విశ్వాసం పెంపొందించే విధంగా కృషి చేయాలి అని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సమన్వయం తో పనిచేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపిటిసిల కోఆర్డినేటర్లు, గ్రామ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

- మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు





**భీమదేవరపల్లి, జూలై 7 (ప్రజాజ్యోతి) :** మండలంలో ఎమ్మార్పీఎస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావన సందర్భంగా జండా ఎమ్మార్పీస్ నాయకులు ఆవిష్కరించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు . మండల్ లోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయడం జరిగింది వంగర లో ఎమ్మార్పీఎస్ నాయకులు 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ కు సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఓల్లాల రమేష్ కి , టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెనుక రాములు కి ,కండే రమేష్ మాజీ సర్పంచ్ కి , గ్రామ కార్యదర్శి వినయ్ కుమార్ కి సన్మానం చేయడం జరిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రేణిగుంట్ల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, మాడుగుల ప్రభుదాస్ ,కోడారి శ్రీనివాస్ మాడుగుల జయకర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ , భీమదేరుపల్లి మండల కో ఇన్చార్జి నాగిల్ల చందర్ ,నాగిల్ల సారయ్య, నాగిల్ల శ్రీకాంత్, గంగారపు రాజయ్య, గిన్నారపు కుమార్ స్వామి ,మాట్ల శ్రీనివాస్, దొడ్డి ప్రభాకర్, కండే సంజీవ్, సుంచు రమేష్ ,బాబు, సిక సురేష్, ఐలపాక స్వామి, పాపక్క ,రాధ, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు..

# పేద కుటుంబం నుంచి గోల్డ్ మెడల్ వరకూ గవర్నర్ జిష్ణు దేవ్ చేతుల మీదుగా పట్టా అందుకున్న రంజిత్






**భీమదేవరపల్లి, జూలై 7 (ప్రజా జ్యోతి) :** కాకతీయ యూనివర్సిటీలో జరి గిన 23వ స్నాతకోత్స వంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన చిట్టెంపల్లి రంజిత్ కుమార్ ఎం.ఏ పొలిటికల్ సైన్స్ విభాగంలో గోల్డ్ మెడల్ అందుకొని గ్రామానికే కాకుండా రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాడు. రాష్ట్ర గవర్నర్ గారి చేతులమీదుగా ఈ గౌరవాన్ని అందుకోవడం విశేషం. పేద దళిత కుటుంబంలో పెరిగిన రంజిత్ చిన్నప్పటి నుంచే చదువుపట్ల ఆసక్తితో ముందడుగు వేశాడు. ఆయన తండ్రి వంగర గురుకుల పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తుండగా, అనారోగ్య కారణంగా విధులకు దూరమయ్యారు. అప్పటి నుంచి తల్లి, అన్న సహకారంతో రంజిత్ తన విద్యను కొనసాగించాడు. ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న రంజిత్, ప్రతికూల పరిస్థితుల్లో కూడా కృషి చేస్తే ఎలా ముందుకు రావచ్చో తన జీవితంతో నిరూపించాడు. ఆయనకు గోల్డ్ మెడల్ లభించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, అభినందనలు వెల్లువెత్తించారు. కష్టపడితే సాధ్యం కానిది ఏదీ లేదు అనే మాటకు సజీవ సాక్ష్యంగా నిలిచాడు రంజిత్.

# ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ముద్దసాని వరుణ్



**భీమదేవరపల్లి, జూలై 7 (ప్రజాజ్యోతి):** ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ముద్దసాని వరుణ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ డిపో నుండి ఎర్రబెల్లి గ్రామానికి ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలను గ్రామస్థులతో కలిసి ఎర్రబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దసాని వరుణ్ ప్రారంభించారు. వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎర్రబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దసాని వరుణ్ అన్నారు. ఆర్టీసీ బస్సు సేవలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోమవారం హుజురాబాద్ డిపో నుండి ఎర్రబెల్లి గ్రామానికి ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలను గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎర్రబెల్లి గ్రామానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. ఎర్రబెల్లి గ్రామానికి బస్సు సర్వీసును ఏర్పాటు చేయడంలో మంత్రి పొన్నం కృషి చేశారని.. వారికి ఎర్రబెల్లి గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేరు శ్రావణ్, దస్తరి కిషోర్, నలివేల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ స్నాతకోత్సవ వేడుకల్లో రఘుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పట్టా ప్రదానం







**ఎల్కతుర్తి జులై 7 (ప్రజా జ్యోతి) :** సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ హాజరై పిహెచ్డి పూర్తి చేసిన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రమనికి చెందిన సాతూరి రఘుకు అవార్డు ప్రధానం చేశారు. కాకతీయ యూనివర్సిటీలో డాక్టర్ సాతూరి రఘు రీసెర్చ్ స్కాలర్ గా సోషల్ ఇంపాక్ట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ డిగ్రీడేసన్ ఏ సోషియాలజీ కల్ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన చేశాడు.అందుకుగాను సోమవారం పిహెచ్డి పట్టా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలేజీ మిత్రులు బంధువులు కుటుంబ సభ్యులు పలువురు సాతూరి రఘును అభినందించారు.

# బోర్లు వేసిన ప్రజా సేవకుడు బండి సంజయ్ కుమార్

- కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు





**భీమదేవరపల్లి, జూలై 7 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కొత్తపల్లి , ముల్కనూర్ గ్రామం లో బోర్లు ప్రారంభించారు. భీమదేవరపల్లి మండలం మెట్ట ప్రాంతం కావడం వలన నీటి కొరత తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేశారు. ఈ సందర్భంగామోదీ 11 సంవత్సరాల పాలనలో భాగంగా 11 మొక్కలు నాటినారు. ముల్కనూరులో గల బోరుబావిని గ్రామపంచాయతీ నల్ల కనెక్షన్స్ అందించారు. దీనికి సహకరించిన ముల్కుమార్ గ్రామపంచాయతీకి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్, చిదురాల రమేష్,జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, దొంగల వేణు, పోడేటి బిక్షపతి,మ్యకల రాజు, సిద్ధమల్ల రమేష్, దొంగల రాణా ప్రతాప్,మహిళా మోర్చా నాయకురాళ్లు అంబీర్ కవిత, గిరబోయిన అరుణ, లక్కిరెడ్డి మల్లారెడ్డి, బొజ్జపురి పృథ్వీరాజ్, బైరి సదానందం,అలుగు భాస్కర్, గుంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారూ.

# కొత్తకొండ వీరన్న ఆభరణాల లెక్కింపు పూర్తి





**భీమదేవరపల్లి, జూలై 7 (ప్రజాజ్యోతి) :** గత రెండు రోజులుగా తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ఆభరణాలు లెక్కింపు పూర్తయినట్లు కార్యనిర్వహణాధికారి పి కిషన్ రావు తెలిపారు. శ్రీ వీర భద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ నందు జ్యువలరీ వెరిఫికేషన్ అధికారి అంజనా దేవి, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రాముల సునీత, ఇన్స్పెక్టర్ అనిల్, పూర్వపు కార్యనిర్వహణాధికారులు సులోచన, రజనీకుమారి, వెంకన్న, మారుతి ల సమక్షంలో బ్యాంకు లాకర్లు తెరిచి దేవాలయంలో స్వామివారు అమ్మవారు వద్ద గల వివిధ బంగారు వెండి ఆభరణాలను లెక్కించగా మిశ్రమ బంగారం 824 గ్రాముల 160 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 140 కిలోల 605 గ్రాముల 200 మిల్లీ గ్రాములు వచ్చినట్లు ఈవో కిషన్ రావు తెలిపారు. అదేవిధంగా ఈనెల 9 బుధవారం స్వామి వారి హుండీ లెక్కింపు కలదని ఉత్సావంతులు లెక్కింపులో పాల్గొనాలని ఈవో తెలిపారు.

# ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన గాదరి

తుంగతుర్తి, జులై 7,(ప్రజాజ్యోతి): తుంగతుర్తి మండలం లోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కుటుంబ సభ్యులను సోమవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పరాల ముత్తయ్య, కాట్ల ఉపేందర్ మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో



బాధపడుతూ ఇటీవల విశ్రాంతి తీసుకుంటున్న బందు కృష్ణను పరామర్శించారు. అనంతరం వెంపటి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ తునికి సాయిలు సతీమణి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రావులపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు చింతకుంట్ల వెంకన్న తండ్రి చెన్నమల్లు మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం మానాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు సుధాకర్ తండ్రి సక్రునాయక్ మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ఏ రజాక్,మారిపెద్ది శ్రీనివాస్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీను, గాజుల యాదగిరి,తునికి లక్ష్మమ్మ, సోమశేఖర్, గుండగాని వీరస్వామి, కొండగడుపుల నాగయ్య, మట్టిపల్లి వెంకట్, శ్రీనివాస్ రెడ్డి వెంకన్న, జెక్కి సతీష్, రచ్చ నవీన్, చింతకుంట్ల మనోజ్, పూర్ణా నాయక్,ఆయా గ్రామాల బిఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

### అమరుల త్యాగాల ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైంది
### సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు

కోదాడ టౌన్, జూలై 7 (ప్రజా జ్యోతి ): ఎస్సీ వర్గీకరణ కొరకు ఎంతోమంది మాదిగలు అమరులయ్యారని వారి త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధ్యమైనదని టి ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు తెలిపారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు.




ఎమ్మార్పీఎస్ జెండాతో ఎన్నో హక్కులను సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ గంధం రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలకొండ ఆదినారాయణ, బాల్గూరి హుస్సేన్, నెమ్మాది దేవమని, కర్ల కమాన్, కుడుముల సైదులు, చిరుమల వెంకటేష్, అడ్వకేట్ రవి బుడగ జంగాల అధ్యక్షులు కాశి ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమం

నడిగూడెం, జులై 7, ప్రజా జ్యోతి : స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ ఆదేశానుసారం విద్యార్థిని విద్యార్థులకు హ్యూమన్ ట్రాఫికింగ్ పై



హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లోఇటీవల శిక్షణ పొందిన స్థానిక కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ చేత ప్రొజెక్టర్ సహాయంతో హ్యూమన్ ట్రాఫికింగ్ లో ముఖ్యంగా.. లేబర్ ట్రాఫికింగ్, హ్యూమన్ ఆర్గాన్స్ ట్రాఫికింగ్ మరియు సెక్సువల్ ట్రాఫికింగ్ వంటి విషయాలను వాటి పర్యావసనాలు మరియు అధిగమించడానికి గల ఉపాయాలను, సలహాలను విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్లు డాక్టర్ జాన్ పాషా కర్నాటి శ్రీధర్ మరియు అధ్యాపకులు కృష్ణ,మహేష్,ఈశ్వర్,వేంకటేశ్వర రావు,ఉపేందర్,నగేష్, మదార్,శ్రీనివాసరావు,ధనుంజయ,తేజ శ్రీ, మని,హేమ,శైలజ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది సుజాత,వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### వర్గీకరణతో దళితులందరికీ రాజ్యాంగ ఫలాలు
### దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింతా బాబు మాదిగ

కోదాడ టౌన్, జూలై 7 (ప్రజాజ్యోతి): ఎస్సీ వర్గీకరణతో దళితులందరికీ






రాజ్యాంగ ఫలాలు దక్కుతున్నాయని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితంగానే 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న వర్గీకరణ సాధ్యమైనదని అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

ఎమ్మార్పీఎస్ జెండా తోనే మాదిగలకు అన్ని రంగాల్లో గౌరవం, సమచిత స్థానం దక్కిందని మాదిగ దండోరా చేసిన ఉద్యమాల ఫలితంగానే నేడు ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, చీమ శ్రీను, నెమ్మది సురేష్, పల్లెటి లక్ష్మణ్, బాణాల అబ్రహం, ఏర్పుల చిన్ని, కందుకూరి నాగేశ్వరరావు, నారకట్ల ప్రసాద్, బొల్లెపోగు స్వామి, పిడమర్తి బాబురావు, సోమపొంగు శ్రీను, కాసర్ల రాజు, ఇటికల మధు, జగదీష్, చింతా వినయ్, రాఖీ, వంశీ,విక్రమ్, రాహుల్,రాజేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంకు భారీగా వరద పోటు..

### -గేట్లు ఎత్తేందుకు సిద్ధమైన అధికారులు..

నిడమనూరు,జూలై07(ప్రజాజ్యోతి): కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వర్షాలు కురియడంతో శ్రీశైలం



ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. ఆల్మట్టి డ్యాం నుంచి దిగువకు భారీగా నీటిని విడుదల చేయడంతో దిగువన ఉన్న ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది. దాంతో గేట్లు ఎత్తేందుకు అధికారులు సిద్ధమైయ్యారు. - కర్ణాటకలోని ఆల్మట్టి డ్యామ్ నుంచి దిగువకు 1,06,070 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి డ్యాం కు లక్ష రెండువేల 14 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదు అవుతుంది. 30.85 టీఎంసీల నీటి నిల్వ ఉండగా 99,933 క్యూసెక్కులు నమోదయ్యింది.అదే విధంగా జూరాల ప్రాజెక్టుకు లక్ష 13వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుండగా 12 గేట్లు ఎత్తి 79,920 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా జల విద్యుత్ కేంద్రాల ద్వారా 29,296 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రంలో 11 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 1,86, 212 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుంది. కాగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్



కు పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా జల విద్యుత్ కేంద్రాల ద్వారా 67,740 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండల మారింది. మంగళవారం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

మునుగోడు, జూలై, 07 (ప్రజాజ్యోతిన్యూస్): మునుగోడు మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ భవనం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, ఇన్చార్జి మేడి శంకర్ మాదిగలు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో మాదిగల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విజయాన్ని గుర్తు చేస్తూ ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఉద్యమంలో భాగంగా తొమ్మిది శాతం రిజర్వేషన్ సాధించి మాదిగ, ఉపకులాలకు భవిష్యత్తులో బంగారు బాట వేసిన ఆయన ఘనతను చాటారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుబ్బ గోపాల్,పందుల మల్లేష్, పందుల పర్వతాలు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీ మండలఅధ్యక్షుడు పందుల అశోక్, పురుషోత్తం మాదిగ ఉద్యోగ సంఘం మండల అధ్యక్షుడు దుబ్బ పురుషోత్తం,మాజీ ప్రజా ప్రతినిధులు పందుల భాస్కర్,పందుల




అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి పందుల లక్ష్మణ్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగపంగ నరసింహ, పందుల వెంకన్న,పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య,పట్టణ జనరల్ సెక్రటరీ సింగపంగ నరేష్,పందుల నరసింహ,జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బ రవి వర్మ,,ఎమ్మార్పీఎస్ నాయకులు,పందుల లింగస్వామి,పందుల నరేష్,పందుల వినయ్, ఏర్పుల ప్రవీణ్,జీడిమడ్ల నరసింహ,ఇరుగు బాలస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నాగారం సబ్ పోస్ట్ మాస్టర్ బదిలీ

నాగారం, జులై 07(ప్రజాజ్యోతి): నాగారం మండల సబ్ పోస్ట్ మాస్టర్ కుందూరు మంజుల



సోమవారం బదిలీ అయ్యారు. దాదాపు మూడున్నర సంవత్సరాలుగా ఇక్కడ మండల ప్రజలకు సేవా లాందించిన ఆమె ప్రస్తుతం సూర్యాపేట పెద్ద పోస్ట్ ఆఫీస్ కి పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది అక్కడ రిపోర్ట్ చేయనున్నారు. ఈ సందర్భంగా నాగారం మండలం తో పాటు వివిధ గ్రామాలకు చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు శాలువాలు, పూలమాల లతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు సహకరించిన మండల ప్రజలకు, పోస్టల్ సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో నాగారం నూతన సబ్ పోస్ట్ మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దేవదాస్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు షేక్ జలాలు, స్వరూప,రమేష్, వెంకటయ్య, తేజ శ్రీ, సౌమ్య లత, సుమన్, లింగామల్లు, యాకుబ్ అలీ, కిషోర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పున్నయ్య మృతి గీత కార్మికులకు తీరని లోటు: బెల్లంకొండ

నడిగూడెం, జూలై 7, ప్రజా జ్యోతి: గీత కార్మికుల సమస్యలపై నిరంతరము పనిచేసిన కుక్కడపు పున్నయ్య మృతి ,గీత కార్మికులకు తీరని లోటు అని గీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మృతుడు పున్నయ్య పెద్ద కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమంలో కుమారులు వీరభద్రం, పరుశు రాం ,వెంకటేష్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లు వీరాంజనేయులు, గురవయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అలవాల రామారావు, సింగిల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రనబోతురామ్ రెడ్డి, గీత కార్మిక సంఘం నాయకులు ఏలేశ్వరావు ,బోలికొండ శ్రీను , మాజీ డైరెక్టర్ మారిశెట్టి నరసింహారావు, ఈద శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి ,వెంకటప్ప రెడ్డి, ఏనుగుల శేషయ్య, రామారావు, తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

# ఘనంగా మొహరం పండుగ వేడుకలు

నడిగూడెం, జులై 7, ప్రజా జ్యోతి: మండల కేంద్రంతోపాటు వల్లాపురం సిరిపురం కరివిరాల గ్రామాలలో మొహరం పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నమని తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సాహిత్య





అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. మొహరం పండగ పురస్కరించుకొని బారేమామ్ ను భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంటికి తిప్పుతూ హిందూ ముస్లిం సోదర భావంతో నిలిచే మొహరం పండుగను నిర్వహించి పీర్ల సందడి చేశారు. మొహరం పండుగ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతమైనట్లు కమిటీ సభ్యులు ఎస్ కే రఫీ, జాన్ షరీఫ్, మోసిన్, జావిద్, నజీర్, మైను, ఆసిఫ్, తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాలతో జరుపుకున్నారు

# అన్ని కులాల మతాల కలయికే భారతదేశం

### మార్కెట్ కమిటీ చైర్పర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

నడిగూడెం, జులై 7, ప్రజాజ్యోతి: అన్ని కులాలు మతాలు వారు భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి ఉండేదే భారతదేశమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో ముస్లింల మొహరం పండుగ సందర్భంగా పాత మసీద్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని కులాలు అన్ని



మతాలవారు కలిసిమెలిసి సోదర భావంతో పండగలు నిర్వహించుకోవడం గౌరవించుకోవటం కొనసాగించటం మంచి పరిణామన్నారు అందరూ కలిసి ఉంటేనే గ్రామాలు అని కులాల వారిని మతాలని గౌరవించుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందని చైర్ పర్సన్ తెలిపారు ఎంతోమంది త్యాగమూర్తులు మన కోసం బౌ తరాల కోసం వారి జీవితాలను త్యాగాలు చేశారని వారి త్యాగాలను వృధా చేయవద్దని ఆమె కోరారు గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు కార్యక్రమంలో వల్లపు శ్రీను గోపి రఫీ జావిద్ ఆసిఫ్ జానీ ముస్తకిం మైను సుభాని నజీర్ కరీం రంగయ్య మేకల వీరబాబు రాజు నవీన్ కుమార్ ఉదయ్ భాస్కర్ వీరేశం వేంకన్న మహేష్ ముస్లిం సోదరులు సోదరీమణులు గ్రామస్తులు పాల్గొని తదితరులు ఉన్నారు...

## జక్రాంపల్లి మండల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నిక



**నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి న్యూస్** ఈరోజు జక్రాన్ పల్లి గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు జక్రాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షునిగా గన్న లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా సొప్పరి సుధీర్ ఎన్నుకోవడం జరిగింది కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు జక్రాన్ పల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు నన్ను గుర్తించి రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటాననీ మరియు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అవకాశం కల్పించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను ఈ కార్యక్రమంలో భాగంగా జక్రాన్ పల్లి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, అర్గుల్ సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి నిజామాబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి వినోద్ మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు మైనారిటీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్ సోషల్ మీడియా మండల్ కోఆర్డినేటర్ నట్ట తిరుపతి బొంబాయి రాజు తిట్ల అనిల్ గన్న శ్రీనివాస్ మోతే సాయిలు గన్న గంగారం బుయ్య గంగాధర్ కుసురుద్దీన్ పొన్నాల భువనేశ్వర్ సొప్పరి పోశెట్టి మాడవేరి శంకర్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ ఆర్ ఫౌండేషన్ ద్వారామైక్ సెట్ వితరణ



**ఆర్మూర్, జూలై 7( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థుల విన్నపం మేరకు ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్,చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్,16 వేల రూపాయల విలువగల మైక్ సెట్,స్పీకర్ సౌండ్ సిస్టమ్ వితరణ చేశారు.గత వారం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ విజయానంద్ రెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు,ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ని ఆర్మూర్ ఫౌండేషన్ కార్యాలయంలో కలిసి, తమ కాలేజీకి మైక్ సెట్ లేదని,ఏ కార్యక్రమం జరిగినా మైక్ సెట్ లేదని, లేకపోవడం వల్లఏ ప్రోగ్రామ్ చేయలేక పోతున్నామని ఫౌండేషన్ తరపున సహాయం చేయమని కోరగా, దానికి సమ్మతించి రాజశేఖర్, మైక్ సెట్ కొని కాలేజీ యాజమాన్యానికి అందించారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఆనందం, హర్షం వ్యక్తం చేసి రాజశేఖర్,కి ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమ%శీ% లో లెక్చరర్ లు బట్టునరేందర్,జి. శ్రీనివాస్, ఏ.చంద్రమోహన్, యం.లక్మన్, పి.నరేశ్, జె.గంగాధర్, అర్గుల్ సురేష్, ప్రముఖ రియల్టర్ అంకాపూర్ రాజేష్, వ్యాపారవేత్త జక్కుల చంద్రశేఖర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు



**ధర్పల్లి,జూన్ 07 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన పలువురు విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు.ఆ విద్యార్థులకు కంటోన్మెంట్ లో సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న మూత రాజ్ కుమార్ నగదు బహుమతులు అందజేసి ప్రోత్సాహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నరేష్, లౌడియా కళ్యాణ్ లకు మొదటి బహుమతిగా 5 వేలు రూపాయలు, రెండవ బహుమతిగా 3వేలు అందజేశారు. హంస వాహిని పబ్లిక్ స్కూల్లో అధిక మార్కులు సాధించిన గడ్డం అకిరా నందన్ రెడ్డి, జిర్రా రుచితలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మూత రాజ్ కుమార్ మాట్లాడుతూ తాను ధర్పల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదువుకొని ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థికి మంచి ఫలితాలు సాధించి, పాఠశాలలకు గొప్ప పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండ అనిల్ కుమార్, ఆర్మూర్ రంజిత్, మిట్టపల్లి ప్రవీణ్, వినీల్ రెడ్డి, జలంధర్, పిండి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ బాటలో మళ్ళీ పునరంకితమవుదాం

**– మాదిగ ఉద్యమ చరిత్రను సమాజానికి చాటి చెప్పాలి**



**రాజంపేట జూలై 7 (ప్రజా జ్యోతి)** మందకృష్ణ మాదిగ ప్రేరణలో మాదిగ జాతి చరిత్రను, ఉద్యమ లక్ష్యాలను సమాజానికి విస్తృతంగా తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం రాజంపేట మండల కేంద్రం తో పాటు ఆర్గొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యెల్ మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో అవమానాలు, అవరోధాలను జయించి, మాదిగతో పాటు అన్ని ఎస్సీ కులాలకు అనేక హక్కులు, అవకాశాలు సాధించిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ పెంపు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు కూడా మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో కొనసాగిన ఉద్యమం పుణ్యఫలమని గుర్తు చేశారు. చెప్పులు కుట్టిన చేతులతో చరిత్ర తిరగరాసిన మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించడం మాదిగ జాతికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి భవిష్యత్తు తరాలకు చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని అన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ, మాదిగ నాయకులు కె.రవి, ప్రవీణ్, జి.రాజనర్సయ్య, రాజు, గంగారాం, రాజారాం, చిన్నగంగారాం, సూరయ్య, నవీన్, రమేష్, బాలరాజు, స్వామి, రాజేష్, భీమయ్య, కిషన్, శంకర్, అశోక్, లక్ష్మి, నర్సవ్వ, లావణ్య, రాజవ్వ, శ్యామల, సుదర్శన్, లింగం, శశి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత కేసరి సిద్ధయ్య మృతి

**- పార్టీకి తీరని లోటు మాజీ ఎమ్మెల్యే**



**రాజంపేట జూలై 7 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కేసరి సిద్దయ్య (55) గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఈ వార్త తెలుసుకొని వెంటనే గుండారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిద్దయ్య మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటు. ఆయన అందరికీ సహాయపడే మంచి మనిషి. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం, అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబానికి సంతాపం తెలిపారు.

## మహిళలను ఆణిముత్యాలుగా చేస్తున్న మహిళా ప్రాంగణం

**– ధ్రువపత్రాల పంపిణీలో డబ్ల్యూసిడిసి, చైర్ పర్సన్ శోభారాణి**





**ఆర్మూర్ జులై 7 (ప్రజాజ్యోతి)** దుర్గాబాయి మహిళా శిశు వికాస ప్రాంగణంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ శిక్షణను అలాగే పిజిడిసిఏ, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి వచ్చిన తెలంగాణ డబ్ల్యూసిడిసి చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాలు పాలనలో కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వంమహిళా ప్రాంగణాలను పట్టించుకోలేదని మహిళలకు ఎలాంటి శిక్షణ మహిళా ప్రాంగణంలో ఇవ్వలేదని అన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చదువుతోపాటు మహిళలకు శిక్షణను అందించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాయకత్వంలో మహిళలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటుందని ఆమె అన్నారు. మహిళలు ఒకే రంగంలో కాకుండా అన్ని రంగాలలో ముందుండాలనే ఉద్దేశంతో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ బ్యూటీషియన్ టైలరింగ్,డ్రైవింగ్, మెకానికల్ ఇంకా అనేక రంగాలలో నైపుణ్యత కూడిన కోర్సులను నేర్చుకుని ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా మహిళలు తమ సొంత కాళ్ళపై నిలబడే విధంగా జీవితంలో నిలబడాలని ఆమె అన్నారు. పెర్కిట్ లోని మహిళా ప్రాంగణంలో రాబోవు రోజుల్లో ఇంకా కొత్త కొత్త నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక తయారు.చేయాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్, కు తెలిపారు. అనంతరం మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ గా శిక్షణ పొందుతున్న వారిని ప్రోత్సహించారు. మీరు నేర్చుకుని డబ్బుల కొరకే కాకుండా రోగులకు చేసే సేవలో ముందుండాలని పేషెంట్ దగ్గరికి ముందుగా వెళ్ళేది మీరేనని తర్వాత డాక్టర్ చూస్తాడని అన్నారు.మీరు. శిక్షణ పొందుతున్నది మీలో సేవాభావం ఉండేటే ఇలాంటి శిక్షణ మీకు ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం పిజిడిసిఏ లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలను పంపిణీచేశారు.పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్,డబ్ల్యూ సి డి సి మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ రెడ్డి,మహిళ ప్రాంగణం అధికారిని, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్,మున్సిపల్ కమిషనర్ రాజు,ఐసిడిఎస్ సిడిపిఓ వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జీవో నెం.282 అమలును నిలిపివేయాలి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 07:** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 282ను నిరసిస్తూ, ఆ జీవోను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేసీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ధర్నా చౌక్ వద్ద దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై.ఓమయ్య, టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జే.భూమయ్య మాట్లాడుతూ జులై 5న రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ షాప్స్ %శ% ఎస్టాబ్లిష్మెంట్ చట్టంలో సవరణ పేరుతో జీవో నెం:282 ను విడుదల చేసిందన్నారు. వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులతో, కార్మికులతో రోజుకు 10 గంటలు పనిచేయించుకోవచ్చని, వారానికి 48 గంటలు మించకూడదని, అది దాటితే ఓటి చెల్లించాలని ఈ జీవోలో పేర్కొన్నదన్నారు. అయితే ఈ జీవోలో అస్పష్టత, సందేహాలు ఉన్నాయన్నారు. కార్మికులతో, కార్మిక సంఘాలతో చర్చించకుండా తీసుకువచ్చిన ఈ జీవోను వ్యతిరేకిస్తున్నామని, వెంటనే జీవో నెంబర్ 282 అమలును నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పని గంటల పెంపు విషయంలో, మోదీ ప్రభుత్వ విధానాన్నే, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే అనధికారికంగా 10 గంటల చొప్పున పనిచేయిస్తున్న యాజమాన్యాలు, ఈ జీవో కారణంగా చూపి, మరింత శ్రమదోపిడీకి పాల్పడతాయన్నారు. మల్టీ నేషనల్, అతి పెద్ద షాపింగ్ మాల్స్ లో సెక్యూరిటీ గార్డులు, సేల్స్ పర్సన్స్, ఇతర సిబ్బంది రోజంతా నిలబడే పనిచేస్తున్నారన్నారు. వీరి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. కార్మికులకు అందుతున్న సౌకర్యాలపై కార్మిక శాఖ వద్ద నివేదికలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. జీవోలో పనిగంటలను పెంచుతూ మాత్రమే పేర్కొన్నారని, కానీ, కార్మికుల ఉద్యోగ భద్రత, ఆరోగ్య, జీవన భద్రత, తగిన వేతనాలపై స్పష్టత లేదన్నారు. జీవోలో వారి కనీస వేతనం ఎంతో ప్రకటించాలన్నారు. అస్పష్టమైన జీవోవల్ల వాణిజ్య సంస్థలు, యాజమాన్యాలు లాభం పొందుతాయి కానీ, అందులో పని చేసే కార్మికులకు ప్రయోజనం లేదన్నారు. పైగా మరింత శ్రమదోపిడికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కార్మిక శాఖ జీవోను అభయన్స్ లో పెట్టి కార్మిక సంఘాలతో చర్చ జరపాలని, అప్పటివరకు జీవో అమలును ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేసీసీ నాయకులు సాయన్న, రాములు, రవి, ఇమ్రాన్ అలీ, ప్రసాద్, కిరణ్, సురేష్, నవీన్, లక్ష్మి, సాయిలు, నరసయ్య, గంగాధర్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**– ఎస్ అనిల్, పీడీ ఎస్ యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి**



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 07:** పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు భారీర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగులో ఉన్న సుమారు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల చెల్లింపులో కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య పద్ధతులనే, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం బాధాకరమన్నారు. వేల కోట్ల రూపాయల ఫీజులు బకాయిలతో ఇబ్బందులు పడుతున్న యాజమాన్యాలు, విద్యార్థుల వద్ద ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నాయన్నారు. ఫీజులు కట్టలేని విద్యార్థులు, సర్టిఫికెట్లు అందక పైచదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతను తెలియజేస్తున్నాయని ఆరోపించారు. విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోవైపు గురుకులాలు, కేజీబీవీల సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు సౌకర్యాలు కల్పించకుండా, ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల బకాయిలను చెల్లించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పుస్తకాల పంపిణీ ఇంకా పూర్తి కాలేదన్నారు. బెస్ట్ అవైలబుల్ 200 కోట్లు ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. అన్ని గురుకులాలు, కేజీబీవీలకు సొంత భవనాలు, ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్స్, స్వచ్ఛమైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లో విద్యార్థుల డిమాండుకు అనుగుణంగా సీట్లను పెంచాలన్నారు. సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఫ్రీ బస్ పాసులు ఇవ్వాలని, అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు సృజన్, నిశాంత్, మహేందర్, చరణ్,ప్రమోద్, స్వరాజ్,సిద్దార్థ్, పల్లవి, రాజశ్రీ, రమ విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దవాఖానకు.. దారేది



**భీమ్ గల్ జులై 7 ప్రజాజ్యోతి.** భీమ్ గల్ పట్టణం కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూచించే బోర్డు పూర్తిగా మసకబారింది.పాతవారికి తప్ప కొత్తవారు ఆసుపత్రి ఎక్కడుందో వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది.దుకాణ సముదాయాల మధ్య ప్రధాన దారి ఉండడంతో దారి ఏర్పడక ,బోర్డు కనబడక కొత్తగా వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యాధికారి స్పందించి బోర్డును ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ఒలింపిక్ అధ్యక్షున్ని మర్యాదపూర్వకముగా

## కలసిన డివైఎస్ఓ పవన్‌కుమార్



**నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రజాజ్యోతి జులై 07:** జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన డి వై ఎస్ ఓ పవన్ కుమార్ జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఈగ సంజీవ్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలసి శాలువా తో సత్కరించారు. జిల్లాలో క్రీడా అభివృద్ధి గురించి వారు చర్చించినారు. క్రీడాభివృద్ధికి జిల్లా ఒలింపిక్ సంఘం పక్షాన అన్ని విధాలుగా సహకరిస్తామని సంజీవ్ రెడ్డి తెలిపారు. ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి, కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్ ఉన్నారు

## పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**- పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్**





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జులై 7:** కామారెడ్డి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల చదువు పూర్తి అయిన తర్వాత పై చదువులకు వెళ్లాలంటే టిసి మెమో బోనఫైడ్ సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి కనుక స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై మీరే ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది ఆ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు వారి ధృవపత్రాలను కళాశాలలోనే వదిలివేయటం వలన పై చదువులకు వెళ్లడం లేదు దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది కావున ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ఆరోగ్యారంటీలు అమలు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు మరియు 2005 విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టని అమలు చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనార్హిని ధ్యేయంగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు దీనిపైన ప్రభుత్వాలు దృష్టి సాధించి ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని వారు అన్నారు మరియు గ్రామాల నుండి పట్టణానికి చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు బస్ పాస్ తీసుకోవడం ఇబ్బందిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15% చార్జీలు పెంచడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమయ్యే విద్యార్థులపై బస్సు పాసులపై 15% చార్జీలు పెంచడం కుదిలించడం మారిందన్నారు మరియు ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పోషక ఆహారం అందించాలని వారు డిమాండ్ చేశారు పైన పేర్కొన్న డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల సీఎం క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా నాయకులు సాయికుమార్, శ్రీకాంత్, రాజేష్, మమత, కావ్య, లావణ్య ,మౌనిక, నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లాను పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల జూలై7(ప్రజాజ్యోతి):** ఇటీవల ఎర్రవెల్లి కెసిఆర్ ఫామ్ హౌస్ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి తో మాట్లాడి ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని కొమ్మూరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి, చేర్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందీగా రాకేష కృష్ణన్,మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్, జనగామ పిఏసిస్ మాజీ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అందే నాని, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశెట్టి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి




**చేర్యాల,జూలై7(ప్రజాజ్యోతి):** చేర్యాల మండల కేంద్రంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూమిగారి దామోదర్ జెండా ఆవిష్కరణ చేశారు. భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల ఉద్యమంలో మాదిగలు న్యాయమైన పోరాటం చేస్తూ ఏ కులానికి అన్యాయం జరిగితే అక్కడ మేమున్నామంటూ న్యాయమైన పోరాటం చేశామన్నారు. 15 మందితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటితో 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అని తెలిపారు. రాష్ట్రంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రోల ఎలీషా, రామగల్ల నాగరాజు, పాకాల అనిల్.పి యాదగిరి, భూమిగారి రాజయ్య, కర్రోల యాదయ్య. ఎర్రోళ్ల రమేష్, భూమిగారి విజయ్,గందమాల మహేష్, సుంచు సురేష్, హమ్లిపూర్ సురేష్,కోటి ప్రభాకర్,గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**– సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్**




**చేర్యాల,జులై 7 (ప్రజాజ్యోతి):** చేర్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎండి కరీం అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను పునరాలోచించి వెంటనే రద్దు చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,మండల కార్యదర్శి బండ కింది అరుణ్, కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్,నాగపురి కనకయ్య, రేపాక కుమార్,దొండకాయల సంపత్, సూర్ణ తిరుపతి,నాయకులు తుప్పతి రాజు, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బూతు లెవెల్ ఆఫీసర్స్‌కి శిక్షణ తరగతులు

**– ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై శిక్షణ**
**– పాల్గొన్న మండల తహసిల్దార్ బాలరాజు**



**ప్రజా జ్యోతి వర్గల్ జూలై 7:** వర్గల్ మండలం గౌరారం రైతు వేదికలో తహసిల్దార్ బాలరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్స్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలరాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి కచ్చితంగా ఓటు హక్కు ఉండాలని ఓటు జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే సరి చేసుకోవడానికి ఇంటింటి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో విచారించి పగడ్బందీగాఉండేటట్లు చూసుకోవాలన్నారు ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ పాత్ర చాలా ముఖ్యమైనదని. బూతు స్థాయిలో ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించి పారదర్శకతను చాటుకోవాలన్నారు తమ విధులను సరిగ్గా నిర్వహించడం వలన ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై నమ్మకం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ట్రైనర్ రామకృష్ణారెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజావాణికి 46 ఫిర్యాదులు

**– ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలి**
**– జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**



**సంగారెడ్డి , జులై 8 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన



చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ పునర్నిర్మాణ (రినోవేషన్) కమిటీ నియామకం



**జగదేవపూర్: జూలై 07(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కమిటీ నియామిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కమిటీలో పదిమంది సభ్యులకు చోటు కల్పించారు. ఈ పునర్నిర్మాణ కమిటీ ఏడాదిపాటు కొనసాగనుంది. కమిటీ సభ్యులుగా కప్పర అను గీత, తాడూరి వెంకట్ రామిరెడ్డి, మాసపాక అనసూర్య, మంగి కిషన్, జుర్రు రాజు, ఎడ్ల జనార్దన్ రెడ్డి, గుండు లక్ష్మణ్, గడ్డం రాజు, పోకల నరసింహులు, చిట్టి దేవేందర్ రెడ్డిలు సభ్యులుగా నియామకమయ్యారు. కొండపోచమ్మ కమిటీ సభ్యులుగా నియామకం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ , ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కష్టపడి నిర్మించుకున్న నిర్మాణాలను కూల్చొద్దు



**చేర్యాల జూలై7 (ప్రజాజ్యోతి):** చేర్యాల మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న కట్టడాల కూల్చివేతను ఆపాలని ప్రధాన రహదారి పై దుకాణ యజమాను దారులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి నిర్మించుకున్న నిర్మాణాలను జాతీయ రహదారి విస్తరణ పేరుతో కూల్చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూల్చివేతలు ఆపకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. విషయం తెలుసుకున్న చేర్యాల ఎస్సై వేముల నవీన్ ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# వేతనాలు ఇవ్వక..పస్తులు తప్పక..

**– నాలుగు నెలల నుండి వేతనాలు రాలేదు**
**– ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు**
**– కుటుంబ భారం అవుతుందని ఆవేదన**

**జగదేవపూర్: జూలై 07(ప్రజాజ్యోతి)** నాలుగు నుంచి వేతనాలు రాక కుటుంబ పోషణ భారం అవుతుంది. పిల్లల చదువులకు చాలా కష్టం అవుతుంది. పని చేస్తూ పస్తులుండే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే అప్పులు అయ్యాయి. సొంత డబ్బులు పెట్టుకుని వన మహోత్సవం కార్యక్రమం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.. ఇదీ ఒక ఫిల్డ్ అసిస్టెంట్ బాధ కాదు జిల్లాలో 298 మంది ఫిల్డ్ అసిస్టెంట్ ల బాధలు.. సిద్దిపేట జిల్లాలో ఉపాధి హామీ పనిలో ఫిల్డ్ అసిస్టెంట్ లుగా మొత్తం 298 మంది పని చేస్తున్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లో వివిధ రకాల పనులు దగ్గరుండి చేయిస్తున్నారు. గత ఎండాకాలంలో గ్రామాల్లో చెరువు పూడికతీత పనులు, భూమి చదును, వ్యవసాయ పొలాలకు దారుల పనులతో పాటు చాలా రకాల పనులు చేయించారు. అలాగే కులీల సంఖ్య పెంచాలని జిల్లా అధికారులు అదేశాలు జారీ చేయడం వల్ల దగ్గరుండి కూలీల సంఖ్య పెంచి పనులు చేయించారు. అలాగే ప్రతి కూలీ హాజరు అన్ లైన్ చేసారు. ప్రస్తుతం వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభానికి సిద్దంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులు కొనసాగుతున్నాయి. కాగా నాలుగు



నెలల నుండి వేతనాలు రాక ఎఫ్ ఏలు పలు ఇబ్బందులు పడుతున్నారు. మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం క్షేత్ర సహాయకులకు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న వారికి సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరు ఉపాధి పని జరిగే ప్రదేశాల్లో అక్రమాలకు తావివ్వకుండా పారదర్శకంగా పనులు నిర్వహించేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తారు. కూలీలతో సమానంగా ఎండలో పనిచేస్తున్న సకాలంలో వేతనాలు అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఉద్యోగ భద్రత లేదు..**

18 ఏళ్ల నుండి పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కూడా లేదని ఫీల్డ్ అసిస్టెంట్లు వాపోతున్నారు. సకాలంలో జిల్లా ఉన్నత అధికారులకు మండల ఏపీవో సాంకేతిక నాయకులు క్షేత్ర సహాయకులు ఫిల్డ్ అసిస్టెంట్ లు వివిధ హోదాలో పనిచేస్తున్న సిబ్బంది మొర పెట్టుకున్న ఫలితం లేదు. అంతేకాకుండా ధర్నాలు రాస్తారోకోలు చేసిన ప్రభుత్వానికి పట్టడం లేదని వాపోతున్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కూలీలకు కూడా ప్రతి వారం వారం డబ్బులు ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ 8 వారాల నుంచి 14 వారాల డబ్బులు కూలీలకు రావాల్సి ఉందని, తమకు వేతనాలు ఆలస్యం అవుతుండడంతో కుటుంబ పోషణ ఎలా పోషించుకోవా ఆందోళన చెందుతున్నారు.

**వెంటనే అందించాలి..ఎఫ్ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి**

నాలుగు నెలల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ పోషణ కోసం పిల్లల చదువు కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్నప్పటికీ పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. ఉన్నత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే అందించాలని కోరుతున్నాం.

## అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న టేక్మాల్

**– కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు షేక్ మజహర్**



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 19 నెలలోనే అభివృద్ధిలో దూసుకుపోతుందని మెదక్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్ ఉన్నారు. విలేకరుల సమావేశంలో ప్రభుత్వం ఏర్పడిన 19 నెలలోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు పరచామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,200 యూనిట్లకు ఉచిత కరెంటు, 500 రూపాయలకె గ్యాస్, పది లక్షల ఆరోగ్య భీమా, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ ,సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, రైతు భరోసా నిరుద్యోగులకు 58 వేల ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు పేదలకు సన్నబియ్యం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవి ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదా అని బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులను మెదక్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్ ప్రశ్నించారు. టేక్మాల్ మండల్ తో సహా అందోల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుంది రాబోయే స్థానిక ఎలక్షన్ లో మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని ఆయన తెలిపారు.

### నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ



**జగదేవపూర్: జూలై 07(ప్రజాజ్యోతి)** జగదేవ పూర్ మండల నూతన ఎస్సైగా సోమవారం జే, కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇక్కడ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన చంద్రమోహన్ బదిలీపై సిద్దిపేట కు వెళ్లారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ జే,కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, అసంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతానని తెలిపారు. మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రిని కలిసిన శ్రీనివాస్ రెడ్డి



**జగదేవపూర్: జూలై 07(ప్రజాజ్యోతి)** రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా ఇన్ ఛార్జీ మంత్రి వివేక వెంకటస్వామిని సోమవారం జగదేవపూర్ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, యువ నేత రాహుల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శాలువా కప్పి సత్కరించారు.

# సర్కార్ భూమి కబ్జా..

**– హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ఖాతరు చేయని మాజీ సర్పంచ్ వైనం**
**– తహసీల్దార్‌కు పిర్యాదు చేసిన రాంపూర్ ప్రజలు**



**కొల్చారం (ప్రజాజ్యోతి) జులై 07:** ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ఖాతరు చేయకుండా మాజీ సర్పంచ్ కబ్జా చేసిన వైనం రాంపూర్ లో చోటుచేసుకుంది. ఆగ్రహానికి గురైన ప్రజలు సోమవారం సదరు వ్యక్తి పై చర్యలు తీసులోవాలని మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారికి పిర్యాదు చేశారు. రాంపూర్ గ్రామ శివారులో కబ్జాకు గురైన కప్పల కుంట, తేనెల కుంటలో మొత్తం 10 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, హెచ్చరిక బోర్డులను ప్రస్తుత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ గత తహ సీల్దార్ గఫర్ మియా ఆదేశాల మేరకు సర్వే నెంబర్ 373 లో కబ్జాకు గురైన 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు, ఇట్టి భూమిలో ఎలాంటి వ్యవసాయ పనులు చేపటవద్దని, ఎవరైనా చేపడితే రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు. తీసుసుంటామని హెచ్చరించిన అవి ఏమి పట్టనట్టు మాజీ సర్పంచ్ యాదగిరి అట్టి భూమిలో అక్రమంగా ట్రాక్టర్ లతో భూమిని చదును చేస్తూన్నాడని పిర్యాదు లో పేర్కొన్నారు. స్పందించిన తహసీల్దార్ శ్రీనివాస్ చారి వెంటనే ఆర్ ఐ, సర్వేయర్ లు పొజిషన్ వద్దకు వెళ్లి నివేదికను తమకు సమర్పించాలని వారిని ఆదేశించారు. ఎవరైనా ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు చేపడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి, జంగిటి పోచయ్య, నెల్లి రాజు, సోమ శేఖర్, ప్రశాంత్, ప్రసాద్, ముత్యం, అనిల్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 61 ఫిర్యాదులు

**మెదక్ (ప్రజాజ్యోతి) జూలై 07:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్య తనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం



నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. భూ సమస్యలు- 29. ఇందిరమ్మ ఇండ్ల కొరకు -07, పింఛన్లు -04, ఇతర సమస్యలు -21 జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ నగేష్, డి.ఆర్.ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాను అవమానించిన వ్యక్తులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

- కులం పేరుతో దూషించి ఆపైన వేధింపులు
- రాష్ట్ర డిజిపి, మానవ హక్కుల సంఘాన్ని కలుస్తాం -ప్రజాసంఘాల నాయకులు



**తాండూర్ జూలై 7 ప్రజా జ్యోతి :** తాండూర్ మం డలం చెన్గేష్ పూర్ గ్రామా నికి చెందిన ఎరుకల కుటుంబా నికి చెందిన మహిళలను మానసికంగా వేధింపులకు గురిచేసి కులం పేరుతో దూషించి దాడి చేసిన రమేష్ గౌడ్, నరేందర్ గౌడ్,నాని గౌడ్,నరేష్ గౌడ్,పవన్ గౌడ్ లపై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం రోజు ప్రజాసంఘాల నాయకుల సమక్షంలో ఎరుకల కుటుంబానికి చెందిన పలువురు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఎరుకల కులానికి చెందిన మహిళలను మానసికంగా వేధింపులకు గురి చేసిన్నారని శారద బస్వరాజ్ కుటుంబాన్ని కులం పేరుతో దూషించి మానసికంగ ఇబ్బందులకు గురి స్తున్నారని వివరించారు. దాడి చేస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, బుస చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్కయ్య,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామానికి చెందిన ఎరుకల శారద, బస్వ రాజ్, కిష్టప్ప లక్ష్మి,శిల్ప పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు పైన ఉన్న రమేష్ గౌడ్ అడ్డుకొని ఎరుకల మహిళలను వేధింపులకు గురిచేసి నోటికి వచ్చిన బూతు మాటలు తిడుతూ కులం పేరుతో దూషించి బహిరంగంగా అవమానించి దాడి చేస్తున్నాడని చెప్పారు. వెంటనే బాధితులకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్ర డిజిపి, మానవ హక్కుల కమిషన్ కూడా కలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, లక్ష్మణ్, సత్తయ్య, బాధితులు బస్వ, రాజు, శారద,లక్ష్మి, ఉన్నారు.

## నేడు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

- తురుమామిడి పీడర్ పరిధిలో విద్యుత్ మరమత్తు పనులు
- తాండూర్ విద్యుత్ శాఖ డిఈ భాను ప్రసాద్



**తాండూర్ జూలై 7 ప్రజాజ్యోతి :** తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో గల 33 కెవి ద్వారా విద్యుత్ సరఫరా అవుతున్న తుర్మామిడి ఫీడర్ నిర్వహణలో భాగంగా కరెంట్ తీగల పై కి వచ్చిన చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేస్తున్న క్రమంలో నేటి ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని తాండూరు సబ్ డివిజన్ డిఈ భాను ప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 08జూలై 2025 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు మరమ్మత్తు పనులు జరగనున్నాయని తెలియ పర్చారు. 33 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని ఘాజీపూర్ సబ్ స్టేషన్, తట్టేపల్లి,ఇందూర్,తుర్మామిడి,బంటారం,కల్ కోడ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది కావున వినియోగదారులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు, సంబరాలు

- ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ఎన్కతల మాజీ సర్పంచ్ మీనపల్లి అనంతయ్య



**మోమిన్ పెట్ జులై 7 ప్రజా జ్యోతి :** మోమిన్ పెట్ మండల పరిధిలో ఎన్కతల గ్రామములో బస్ స్టాప్ ముందు మాజీ సర్పంచ్ మేనేపల్లి అనంతయ్య ఆధ్వర్యంలో మహాజననేత,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు, 31వ ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దండోరా జెండా పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మీనపల్లి అనంతయ్య మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 31 సంవత్సరాల పోరాట ఘట్టాలను,మన జాతి సాధించిన తొమ్మిది శాతం వాటా రిజర్వేషన్స్ గురించి వివరించడం జరిగింది. మందకృష్ణ మాదిగ అనగారిన వర్గాల ప్రజల కొరకు అనేక సామాజిక ఉద్యమాలను నడిపి ప్రభుత్వాలను ఒప్పించి మెప్పించి అనేక సంక్షేమ పథకాలు ఆజ్యం పోయడం జరిగింది...ఇలాంటి పోరాట ఘట్టాలను మన ప్రజలకు వివరిస్తూ అనేకమందిని ఏకం చేస్తూ మరో పోరాటానికి సిద్ధమవుదామని తెలియజేస్తూ నా మన్నారు.. చిన్నపిల్లలకు గుండెపోటు వచ్చినప్పుడు తల్లిదండ్రులకు డబ్బులు లేక ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికిని మందకృష్ణ మాదిగ ఎంతో మంది పిల్లలకు సహాయంచేశారు. ఆరోగ్యశ్రీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ కార్డు కొరకు కొట్లాడినా గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు డప్పు పోచయ్య కక్కిన గారి కృష్ణ,అర్కతల సమ్మయ్య, కట్టెల నాగరాజు కార్బర్, ఉపసర్పంచ్ డప్పు నర్సింలు, సూర్యపేట పోచయ్య, పామగళ్ల మహేందర్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు తలారి ఆనంద్, తలారి రమేష్, గుంతపల్లి రాజు మ్యాతరి శ్రీనివాస్, తలారి జగన్ ,మీనపల్లి భాను తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - మొరంగపల్లి క్రిష్ణ

- పార్టీ మాజీ..%ఐబీ% సెల్ అధ్యక్షులు మోమిన్ పేట్ మండలం



**మోమిన్ పెట్ జులై 7 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహనీయుల విగ్రహాలకు రక్షణ లేకుండా పోతుందని వెంటనే గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని మొరంగపల్లి కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంలో వికారాబాద్ పట్టణంలో సుభాష్ నగర్ ఐటిఐ శిక్షణా కేంద్రంలో గల హనుమాన్ ఆలయంలోని హనుమాన్ విగ్రహాన్ని మరియు వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం అదేవిధంగా ఆదివారం నాడు రాత్రి వికారాబాద్ పట్టణంలో గల రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్యగా భావిస్తూ చాలా తీవ్రంగా ఖండిస్తున్నాని నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు
- ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకమైన ఘటం
- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పెద్దోళ్ల ఆనంద్ కుమార్





**తాండూర్ జూలై 7 ప్రజాజ్యోతి :** ఓ మరపురాని శక్తిగా 31 సంవత్సరాల పాటు నిర్విరముగా పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ త్యాగం ఎప్పటికి మర్చిపోలేమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్ మాదిగ గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాది 60వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇన్చార్జి గట్టుగల్ల ప్రశాంత్ మాదిగ, సీనియర్ నాయకుడు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్ మాదిగ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్లు, వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వం లో ఎన్నో పోరాటాలు చేసి ఈ దేశంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగట్టుకొని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండదండాలతో సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడం జరిగిందన్నారు. అదేవిదంగా అదే వర్గాల ప్రజల శ్రేయస్ కోసం పోరాటాలు చేసి ఆరోగ్యశ్రీ కార్డు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ కోసం ఎన్నో ఆటంకాలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులు నర్సిములు, తాండూర్ మండల ఇంచార్జ్ జగదీష్ మాదిగ, ఎంఆర్పిఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమా శంకర్ మాదిగ, వైబాల్.రాజ్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, దశరథ్ మాదిగ,మాణిక్యం మాదిగ, నరేష్,బద్రి,లాలప్ప మాదిగ, శ్రీనివాస్ మాదిగ,భారత్ మాదిగ, అశోక్ మాదిగ, వెంకటేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సంగెం కలాన్ రోడ్డుకు మరమ్మత్తులు చేయండి

- ఆర్.అండ్ బిఏఈకి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకుడు
- త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేస్తాం





**తాండూర్ జూలై 7ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం సంగెం కలాన్ గ్రామానికి వెళ్లే తారు రోడ్డు కు మరమ్మత్తు పనులు చేయాలని కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కే సంజీవరెడ్డి తాండూరు రోడ్లు భవనాల శాఖ ఏఈ శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుండి తాండూర్ వెళ్లేందుకు రోడ్డు బాగో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. వర్షం కురిస్తే రోడ్డుపైన ఏర్పడిన గోలలో నీళ్ళు నిలిచిపోయి ఎక్కడ గోతి ఉందో కూడా తెలియని పరిస్థితిలో ప్రయాణించాల్సి వస్తుందని చెప్పారు. మా రోడ్డు బాగు చేస్తేనే పాఠశాలలు, కలశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనులకు వెళ్లే ప్రజలకు ఇబ్బందులు పోతాయని గుర్తు చేశారు. కేవలం హమీలకే పరిమితమైన రోడ్డు నిర్మాణం పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో కూడా తెలియని అయోమయ స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. ఏఈ శ్రవణ్ కుమార్ తాండూర్ మండలం సంగెం కలాన్ గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా రూ.1కోటి 72 లక్షల నిధులు విడుదల అయ్యాయని చెప్పారు. ఇట్టి నిధులకు సంబంచిన టెండర్ ఎస్ ఎస్ ట్రస్ట్‌కు అప్పగించడం జరిగిందని చెప్పారు. రోడ్డు నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు

- ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్





**మోమిన్ పేట్. జులై 7 ప్రజా జ్యోతి :** మోమిన్ పెట్ మండలంలో ఆధ్వర్యంలో మహాజననేత,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు, 31వ ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దండోరా జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 31 సంవత్సరాల పోరాట ఘట్టాలను,మన జాతి సాధించిన తొమ్మిది శాతం వాటా రిజర్వేషన్స్ గురించి వివరించడం జరిగింది. మందకృష్ణ మాదిగ అనగారిన వర్గాల ప్రజల కొరకు అనేక సామాజిక ఉద్యమాలను నడిపి ప్రభుత్వాలను ఒప్పించి మెప్పించి అనేక సంక్షేమ పథకాలు ఆజ్యం పోయడం జరిగింది...ఇలాంటి పోరాట ఘట్టాలను మన ప్రజలకు వివరిస్తూ అనేకమందిని ఏకం చేస్తూ మరో పోరాటానికి సిద్ధమవుదామని తెలియజేస్తూ నా మన్నారు.. చిన్నపిల్లలకు గుండెపోటు వచ్చినప్పుడు తల్లిదండ్రులకు డబ్బులు లేక ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికిని మందకృష్ణ మాదిగ ఎంతో మంది పిల్లలకు సహాయంచేశారు. ఆరోగ్యశ్రీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ కార్డు కొరకు కొట్లాడినా గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు.కార్యక్రమంలో సుభాష్ భీమయ్య సందీప్ సురేష్ మహేందర్ లక్ష్మణ్ రాజు నర్సింలు మోహన్ చంటి శోభన్ తదితరులు పాల్గొన్నారు

## డా "బాబు జగ్జీవన్ రాం ఆశయసాధనకై పనిచేద్దాం

- డా ""బాబు జగ్జీవన్ రావ్ సంఘ సభ్యులు



**మోమిన్ పేట్ జులై 7 ప్రజాజ్యోతి :** మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల ఎస్సీ కమిటీ హాల్లో నిర్వహించిన భారత మాజీ ప్రధాని స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా వర్ధంతి నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా గొప్ప సంఘసంస్కర్త అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు తలారి రమేష్ తలారి, తలారి నర్సింలు, కట్టెల నాగరాజు కార్బార్ బోడ పట్ల కృష్ణ,తలారి ఆనంద్, తలారి జగన్ లంబడి సురేష్,సూర్యపేట సతీష్ కనికారి రమేష్, సంతు పామగళ్ల మహేందర్, ఎన్కతల అంబేద్కర్ సంఘ సభ్యులు బాబు జగ్జీవన్ రావు సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నూతన సీఐ వెంకట సుబ్బారావుకు అభినందనల వేల్లువ

- శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జులై 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నూతన సిఐ గా వెంకట సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్ పల్లి సిఐ వెంకట సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలబుకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, కొండలరావు, కిషోర్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు కలిశారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**బషీరాబాద్ జులై 07 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల లో 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ, ఎమ్మార్పీఎస్ మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది బషీరాబాద్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొనిగేరి నరసింహులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాములు మాదిగ, మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు, బసప్ప మాదిగ, కురుపతి మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు భీమప్ప మాదిగ, శ్రీకాంత్ మాదిగ, సొసైటీ డైరెక్టర్ గోపాల్ మాదిగ, వెంకటప్ప మాదిగ, మొగులప్ప మాదిగ, భీమప్ప ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొనిగేరి నర్సింలు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు 31 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాడిన మందకృష్ణ మాదిగ కళ నెరవేరిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణలో తొమ్మిది శాతం వాటా ఎస్సీ మాదిగ కులాలకు రాజకీయం ఉద్యోగం వాటిలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మందకృష్ణ మాదిగ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.వారు ఒక ఏబిసిడి వర్గీకరణకి కాదు వికలాంగులకు పింఛన్ విషయంలో, చిన్నారులకు గుండె జబ్బుల గురించి ఆరోగ్యశ్రీ కార్డు, కుల మతాలకు భేదం లేకుండా రెండు రాష్ట్రాలలో పోరాటం చేయడం జరిగింది. మందకృష్ణ మాదిగకు సబ్బండ వర్గాలు సమాజం మొత్తం వారికి రుణపడి ఉంటామని అన్నారు.

## సాయి నగర్ రోడ్డు ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలి... కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, జులై 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్లోని తూర్పు సాయి నగర్ లో గల హై టెన్షన్ రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రోడ్డు మార్గం ఇరుకుగా మారింది. లేఅవుట్ ప్రకారం సాయిబాబా ఆలయం ముందు 60 ఫీట్ల రోడ్డు ఉండగా ఇంటి యజమానులు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అస్తవ్యస్తంగా తయారైన రహదారిని అధికారులు పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసిన సైతం ఆక్రమణల అడ్డుతో రోడ్డు వేయలేకపోతున్నారు. ఇదే విషయమై కమిటీ సభ్యులు పలుమార్లు ఆక్రమించిన నిర్మాణదారులకు హెచ్చరించిన పెడచెవున పెట్టడంతో రహదారి మొత్తం గుంతలయమాయంగా మారి స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయి నగర్ తూర్పు కమిటీ సభ్యులు ఇదే విషయమై పలుమార్లు వివిధ అధికారులకు వినతి పత్రాలను అందజేసి రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు పర్యటించి రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఇంటి యజమానులకు నోటీసులు అందజేసి హెచ్చరించిన పట్టించుకోవడం లేదు. ఇదే విషయమై కమిటీ సభ్యులు నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలు చేసుకున్నారు. ఆక్రమించిన ఇంటి యజమానులకు కమిటీ సభ్యులు మరో మారు విన్నవించారు. వారు వినని పక్షంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు, హైడ్రాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దానితో పాటుగా రోడ్డుగా అడ్డంగా ఉన్న వినాయక మండపాన్ని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని తీర్మానించుకున్నారు. సొసైటీ కార్యాలయాన్ని తొలగించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వెనక్కి జరపాలని నిర్ణయించుకున్నారు. సొసైటీ సభ్యుల విన్నపంతో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఇంటి యజమానులు స్వచ్ఛందంగా తొలగించి రోడ్డు మార్గాన్ని వేసేందుకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సాయి నగర్ తూర్పు కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్ పల్లి, జులై 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్ లోని శ్రీశ్రీ నగర్, ఇందిరా నగర్ బస్తీలో పర్యటించి ప్రజల సమస్యల తెలుసుకుని సమస్య పరిష్కారం దిశగా అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బస్తీల్లో నెలకొన్న డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సదుపాయాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ రూపురేఖలు మారాయని ఒకప్పుడు ఈ ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలైన డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ వ్యవస్థలు ఉండేవి కావని, మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కాలనీ రూపురేఖలు మార్చామని అన్నారు. అతి త్వరలోనే పెండింగ్ పనులు కూడా పూర్తిచేసి అత్యంత సుందరంగా ఈ కాలనీలు తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ మొదలగు అన్ని విభాగాల అధికారులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా గోరింటాకు వేడుకలు పాల్గొన్న మాజీ సర్పంచ్ బాలే శోభారాణి

జగిత్యాల టౌన్ జులై 7 ప్రజా జ్యోతి
పద్మశాలి మహిళా కిట్టి జగిత్యాల వారి ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు ఉమ శంకర్ గార్డెన్ లో జరిగినవి. ఒకరికొకరు ఆడపడుచులు గోరింటాకు పెట్టుకుని ఆనందపడ్డారు ఆషాఢ



మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది ఒక సాంప్రదాయ ఆచారం. దీని వెనుక ఆరోగ్యపరమైన కారణాలు కూడా ఉన్నాయి. గోరింటాకు చర్మానికి, ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఆడపడుచులు తెలియజేశారు .
ఈ కార్యక్రమం లో భీమానాతి ఉమా అడ్వకేట్, బాలె శోభా రాణి, మాజీ సర్పంచ్,
వనమాల పద్మావతి, వీరబాత్తిని అనిత,వీరబాత్తిని రాధ లక్ష్మి, కస్తూరి శైలజ,మహిళలు పాలుగోనారు.

## జగిత్యాల పట్టణం శ్రీ మార్కండేయ దేవాలయం మండపంలో జగిత్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ కార్యక్రమానికి హాజరైనా మాజీ

### మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి

జగిత్యాల టౌన్ జులై 7 (ప్రజా జ్యోతి)
జగిత్యాల పట్టణం శ్రీ మార్కండేయ దేవాలయం మండపంలో జగిత్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ కార్యక్రమానికి హాజరై శు




భాకాంక్షలు తెలిపిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ వాయిస్ డిస్టిక్ గవర్నర్ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, చీఫ్ గెస్ట్ లయన్స్ మోర బద్రేశం గారు, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ గాలి పెల్లి వెంకట్, డిస్టిక్ క్యాబినెట్ కోశాధికారి డాక్టర్ కామాని శ్రీనివాస్, రీజినల్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్, అధ్యక్షులు వడ్లగట్ట శంకర్, సెక్రటరీ గుండేటి గంగాధర్, కోశాధికారీ సామల శ్రీహరి, తాటిపాముల వినోద్ కుమార్, భోగ వెంకటేశ్వర్లు, కొక్కుల ప్రభాకర్, వడ్లగట్ట గోపి, స్వాతి, భూలక్ష్మి, అనిత,సుజాత, లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, నాయకులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల టౌన్,జూలై 7, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది



అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## పలు అభివృధి సీసీ రోడ్స్ డబుల్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

జగిత్యాల, జూలై 7,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి భీమారం మండలం లో సోమవారం రోజున ,ఈజీఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కల్వకోట గ్రామంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం లో భాగంగా దమ్మన్నపేట నుండి కాచారం వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. వెంకట్రావు పేట గ్రామంలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రికి బండి సంజయ్ కుమార్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా ఎంపీ నిధుల ద్వారా సీసీ రోడ్స్ లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీ వాకర్ రెడ్డి, ఈ పి ఆర్ ఇంజనీరింగ్ అధికారి లక్ష్మణరావు, తహసిల్దారులు ఎంపిడిఓలు సంబంధిత, అధికారులు తదితరులు, పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత.

జగిత్యాల్ టౌన్,జూలై 7,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలో సోమవారం సమీకృత




జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 39 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిషనల్ అధికారి మధుసూదన్,మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,జులై 7, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బోధనపు అంకిత గుర్రం కీర్తన ఓదెల కావేరీలు పదవ తరగతి యందు అత్యధిక మార్కులు సాధించి ఐఐఐటి బాసర యందు సీటు సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి నివాసంలో కలువగా విద్యార్థినులను ఉపాధ్యాయులను అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు,వచ్చే విద్యాసంవత్సరం మరింత మంది అర్హత సాధించాలని ఆకాంక్షిస్తున్న, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించటానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని,విద్యార్థులకు బోధనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయులను



నియమించామని,ఉపాధ్యాయ బదిలీలు,ప్రమోషన్ చేపట్టడం జరిగింది అన్నారు,దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాము అని,నిధుల మంజూరు తో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది అన్నారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తూ ,మంచి స్థానం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్న అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామ్ మనోహర్ రావు ఉపాధ్యాయులు వేముల రాంరెడ్డి పిడి జమున తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఖ

## కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఫైర్

చొప్పదండి, జూలై 7(ప్రజా జ్యోతి):

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరు బోడిగుండుకు మోకాలికి ముడి పెట్టినట్లు ఉందని చొప్పదండి మాజీ



ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం విమర్శించారు.మోటార్లు ఆన్ చేసి పొలాలకు నీళ్లు ఇవ్వాలని అడిగితే, కుంగిన బ్యారేజ్ నుంచిఎత్తిపోయాలా అని ప్రశ్నిస్తున్నారు.కుంగింది బ్యారేజి కాదు, మీ బ్రెయిన్ అని ఎద్దేవా చేశారు. మేడిగడ్డలో ఒక్క పియర్ కుంగితే, మీ బ్రెయిన్ మాత్రం మొత్తం కుంగినట్లుందన్నారు.
అసలు బ్యారేజీకి, మోటార్లు ఆన్ చేయడానికి ఏమైనా సంబంధం ఉందా అనిప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు.
కన్నెపల్లి పంప్ హౌజ్ మినిమం డ్రా లెవల్ 93.5 మీటర్లు అయితే 96 మీటర్ల ఎత్తున నీళ్లు ప్రవహిస్తున్నాయి.. కన్నెపల్లి పంపు హౌస్ మోటార్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశాం.అది చేయకుండా మళ్ళీ అవే బురద రాజకీయాలు మాట్లాడుతున్నారు. గోదావరి నీళ్లను రైతుల పొలాలకు మళ్లించాలని మేము అడుగుతుంటే, సాకులు చెబుతూ నీళ్లు కిందకు వదులుతున్నారు.
283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన రికార్డు ఎలా సాధ్యం అయ్యింది?.
మీ 19 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెక్ డాం నిర్మించారా? ఒక్క చెరువు పూడిక తీశారా? కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చారా? కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ సిస్టమ్ వల్లనే రిజర్వాయర్లు నిండాయి.చెక్ డ్యాంలు చెక్ డ్యాంలు మత్తళ్లు దుంకాయి. చెరువులు నిండుకుండలా మారాయి. భూగర్భ జిల్లాలు పెరిగాయి. పొలాలకు నీళ్ళు అందాయి.
బిఆర్ ఎస్ సాధించినఘనతను, కాంగ్రెస్ ఘనతగా చెప్పుకుంటూ తిరగటం తప్ప మీరు చేసింది ఏముంది?కల్వకుర్తి విషయంలో మీరు ఇచ్చిన ప్రెస్ నోట్ లోనే మీకు సమాధానం ఉంది. నీటి నిల్వల ఆధారంగా ఒక్కో ఏడాది ఒక్కో తేదీన లిఫ్టులు ఆన్ చేస్తుంటారు. మే 30న శ్రీశైలానికి వరద వస్తే ఇప్పటివరకు కల్వకుర్తి మోటార్లు ఎందుకు ఆన్ చేయలేదు. వరద రూపంలో నీళ్లు కిందకు తరలి వెళ్తుంటే జులై, ఆగస్టు అంటూ ముహూర్తాల కోసం ఎందుకు చూస్తున్నారు?రైతు సంక్షేమం పట్ల మీకున్న చిత్తశుద్ధి ఇదేనా? అని ప్రశ్నించారు. మొద్దు నిద్ర వీడి, కెసిఆర్ డిమాండ్ చేసినట్లు మోటార్లు ఆన్ చేయండి.. పంటపొలాలకు నీళ్ళు ఇవ్వండి.లేదంటే మీ నిర్లక్ష్యం వల్ల వచ్చే కృత్రిమ కరువుకు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని రవిశంకర్ హెచ్చరించారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి),, జూలై 07:
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా
తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.
-

## రహదారి అడ్డుగా చెట్ల కొమ్మలు

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.

జగిత్యాల రూరల్, జులై 7, (ప్రజాజ్యోతి)
జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారికి అడ్డుగా చెట్ల కొమ్మలు. తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న వాహనదారులు.



జగిత్యాల రూరల్ మండలంలోని చల్ గల్ గ్రామంలో రైలు వే బ్రిడ్జి కింద నుంచి జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారి జగిత్యాలకు వచ్చే వైపు రహదారికి అడ్డుగా చాలా రోజుల నుంచి చెట్ల కొమ్మలు ఉండడం జగిత్యాల వైపు వచ్చే వాహనాలకు పెద్ద సమస్యగా మారిందని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొకుంటున్నామని వాపోతున్నారు. చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండి తాకడంతో అదుపు తప్పి వాహనదారులు ప్రమాదాలు గురైతున్నారని స్థానికులు తెలిపారు. సంబధిత అధికారులు స్పందించి వీలైనంత త్వరగా చెట్ల కొమ్మలను తొలగించి వాహనదారులకు సమస్యకు పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

## ప్రజా ఉద్యమకవి నేర్నాల కిషోర్ కు సన్మానం

చొప్పదండి ,జూలై 7 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమితులైన ఉద్యమ కవి, గాయకుడు నెర్నాల కిషోర్ ను సన్మానించారు. కిషోర్ ను సన్మానించి అభినందించిన వారిలో



కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడి చలపతి, ప్రధాన కార్యదర్శి మావురాల ఎల్లమ్మ ఫేం గసికంటి కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సామాజిక, ఉద్యమ గీతాలకు కిషోర్ ప్రాణప్రతిష్ట చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లాటి దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన ఉద్యమకారుడు అని అన్నారు. సారధిలో ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరిగాయని సారధి కోఆర్డినేటర్ ఉద్యోగాలను కిషోర్ దంపతులు వదులుకున్నారని తెలిపారు. కిషోర్ ను సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాం, సారధి చైర్మన్ వెన్నెల తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శాలపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ప్లేట్స్ పంపిణీ

హుజురాబాద్ రూరల్, జూలై07 ( ప్రజాజ్యోతి ):

హుజురాబాద్ మండలం శాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థి ఆడేపు



అనిల్ వాటర్ బాటిల్ ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో ఉపయోగించేందుకు వాటర్ బాటిల్స్ ప్లేట్స్ పంపిణీ చేశానని అన్నారు. ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తాయినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామస్తులు,అధికారులు సహకరించాలని కోరారు..

## మాదిగలకు నూతన శకం ఆరంభమైంది: ఎమ్మార్పీఎస్

చొప్పదండి, జూలై 7 (ప్రజా జ్యోతి):
ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవంతో మాదిగలకు నూతన శకం ఆరంభమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చి చేసిన ఉద్యమం ఫలించిందని అన్నారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు, మద్దతు ప్రకటించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల సమరంలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఎస్సీ శాసనసభ నియోజకవర్గంలో దళితులకు పెద్దపీట వేయాలని ఆకాంక్షించారు. దళిత యువతకు తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి మనుగడ కోసం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి... జేఏసీ నాయకులు.

సత్తుపల్లి జూలై7(ప్రజా జ్యోతి).
కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బుధవారం న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి,కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్టియూసి,సిఐటియు, టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. జే.వి.ఆర్ ఓసి,కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శిలు రామారావు,బాలాజీ, నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్ లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఏఐటియుసి,సెంట్రల్ కమిటీ మెంబర్ జి. వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్,సముద్రాల సుధాకర్ ,సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్,నరసింహారావు, టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్,అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్ లను 4 కోడ్స్ కుదించి,విభజించి, కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్ లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు,వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని,సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర,ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు



వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ,సిఐటియు, టీబీజీకేఎస్,ఐఎఫ్టియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ప్రజావాణి పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలి**
- **మండల స్థాయిలో అధిక సమస్యలు పరిష్కారం కావాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025 జనవరి నుండి ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న185 ప్రజావాణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం కలిగించాలని తెలిపారు.జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని, ప్రజల సమస్యలు చాలా వరకు మండలంలోనే పరిష్కారం కావాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ ప్రజలకు సంబంధించిన సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక అడుగు ముందుకు వేసి పని చేయాలని అన్నారు.జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ








పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ ను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి చెక్ లిస్ట్ తయారు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్ బ్యాక్ అందించాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీ వాసులు సర్వే నెంబర్ 147, 148, 149 లో గత 11 ఏళ్లుగా భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ 2 వేల కుటుంబాలకు వంద గజాలు చొప్పున ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని,త్రాగునీరు, కరెంట్ వంటి మౌళిక వసతులు కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రజలు పడుతున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీఓకు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామానికి చెందిన పర్వత నాగమణి తన కుమారుడు శ్రీరామ్ 6వ తరగతి చదువుతున్నాడని, నాయకన్ గూడెం గురుకులంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, బీసీ సంక్షేమ శాఖ ఆర్.సి.ఓ. రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజెర్ల మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన చల్లా తిరుపతమ్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఎంపిడిఓకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరానికి చెందిన ఎం.మల్లేశ్వరి తాను పిజి డిప్లమా కంప్యూటర్ చేసి ఉన్నానని, ప్రైవేట్ కంపెనీలో ఐదు సంవత్సరాల పాటు పని చేశానని, ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ అసిస్టెంట్ గా పని చేశానని,పిఎంకేవివై సర్టిఫికెట్ ఉందని, ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం గండగలపాడు గ్రామ ప్రజలు జాతీయ రహదారి వల్ల భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన భూములకు వెళ్లేందుకు మార్గం లేదని, జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు,పంట కాలువలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఆర్డిఓ ఖమ్మంకు రాస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పది రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం రైల్వే కాలనీ గ్రామస్తులు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనం రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూములలో నిర్మించాలని,జి.పి.భవనం నిర్మాణం కోసం ప్రైవేటు స్థలాలను సేకరించవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ.కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాసరి చిట్టి నాయన జన్మదిన వేడుకలు.

సత్తుపల్లి జూలై7(ప్రజా జ్యోతి).
గంగారం గ్రామం శ్రీమంతుడు, ప్రజల మన్ననలను పొందిన మహోన్నతుడు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నేనున్నాను అనే అండ దండలతో, లక్షల రూపాయలు ఖర్చుపెట్టి గంగారం గ్రామాన్ని అభివృద్ధి చేసిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) జన్మదిన వేడుకలను సోమవారం



కాంగ్రెస్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకి తినిపించి, అందరూ మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గంగారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపి,నిరుపేదలకు, స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ,ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆర్థికంగా చేయూతనిచ్చి సహాయం చేసిన గొప్ప మనిషి మన చిట్టి నాయన అని అన్నారు. గంగారం చుట్టుపక్కల గ్రామాల్లో గల వివిధ ఆలయాలు,చర్చిలు వాటి అన్నిటికి సొంత ఖర్చులతో అభివృద్ధి చేసి,కుర్చీలు, బల్ల లను కొన్ని వందల మంది పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసిన శ్రీమంతుడు అని అన్నారు. ఆయన పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో అదృష్టమని,గ్రామానికి ఒక్కరు ఆయన ఇలాంటి వాళ్ళు ఉండాలని,నిండు నూరేళ్లు భవిష్యత్తులో చాలామందికి సహాయకారిగా ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలోకోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు, బండారు మారేష్, జల్లిపల్లి వాసుదేవరావు, బండారు జగదీష్, ఎస్ కె సుభాని, కోటమర్తి జవహర్లాల్, వలపర్తి మోహనరావు, కొండపల్లి మహేష్, బెజవాడ మనోజ్, తగరం పోలయ్య, సత్యం, బండారు చిన్నమారిష్ , రాచమల్ల నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్స్ సాధించిన నవభారత్ కాలేజీ.

సత్తుపల్లి జూలై7(ప్రజా జ్యోతి).
వరంగల్ లో సోమవారం నిర్వహించబడిన కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం లో నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఎంఎస్సీ కెమిస్ట్రీలో3 గోల్డ్ మెడల్స్, బిఎస్సి లో 4 గోల్డ్




మెడల్స్ మొత్తం ఏడు గోల్డ్ మెడల్స్ సాధించి గవర్నర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 49 సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని 473 కళాశాలలలో మరే కాలేజీ సాధించలేని విధంగా 7 గోల్డ్ మెడల్స్ ను సాధించిన ఏకైక కళాశాల నవభారత్ అని చైర్మన్ గాదె నర్సింహారెడ్డి తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు కూడా క్రమశిక్షనతో శ్రమించి తగిన ప్రతిభ కనబరచాలని కళాశాల కరస్పాండెంట్ జీవి లింగారెడ్డి కోరారు. ఇంతటి విజయాన్ని సాధించినటు వంటి వీరిని ప్రిన్సిపల్, యాజమాన్యం,అధ్యాపక బృందం మరియు విద్యార్థులు అభినందించారు.

# 10 గంటల పనిదినాల జీవో 282 ను ఉపసంహరించుకోవాలి

భద్రాచలం టౌన్, జులై 7(ప్రజాజ్యోతి)
కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 10 దినాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తూ జీవో విడుదల చేయడం కార్మిక చట్టాలను కాల రాయడమేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలి వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి



నర్సారెడ్డి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కే శ్రీనివాసరావు లు అన్నారు.. తక్షణం జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష పార్టీలు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 10 గంటల పని దినాలు పెంచుతూ ఇచ్చిన జీవో 282జీవో కాపీలు దగ్ధం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిపిఐ పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కెచ్చల కల్పన, టిఆర్ఎస్ పట్టణ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ, బిఆర్ఎస్ పట్టణ సిఐటియు పట్టణ , ఐ ఎన్ టి యు సి పట్టణ నాయకులు మాధవరావు.. ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కంభంమెట్టు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి,టిఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రభుత్వ కుమార్ జై ప్రేమ్ కుమార్ కె సీతామహాలక్ష్మి, సి.పి.ఐ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, శోభన్ బాబు, చంటి, ఉమాదేవి, ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి,పూర్ణ, గౌతమి,సుబ్బలక్ష్మి సిఐటియు నాయకులు వై వెంకట రామారావు, నాగరాజు, అజయ్ కుమార్, భూపేంద్ర,పెయింటర్ వర్కర్ సీనియర్ నాయకులు జాకీ, రాడ్ బెండింగ్ నాయకులు రాజబాబు, బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# గిరిపుత్రులకు కొండంత అండగా శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ.

## పల్లెల్లో అక్షర జ్ఞానాన్ని పంచుతున్న పంతులయ్య.

## విద్యతోనే పేదరికం పోతుంది.... డా. కృష్ణ చైతన్య స్వామి.

భద్రాచలం : మన్యం లో అనేక సేవలు చేస్తున్న నృసింహా సేవా వాహిని సంస్థ గత కొన్ని సంవత్సరాలనుండి గిరిపుత్రులకు కొండంత అండగా నిలుస్తూ పేద బిడ్డలకు అక్షర జ్ఞానాన్ని అందిస్తున్నది. ప్రతి సంవత్సరం విద్యావికాసం అనే కార్యక్రమం ద్వారా కొన్ని వేల మంది చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు బ్యాగు లు ఇతర స్టేషనరి కిట్లు చేసి మన్యంలో పేద బిడ్డలకు ఓ వరం లా సేవలందిస్తున్నది శ్రీనృసింహా సేవా వాహిని. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ మన్యం లో అనేక గ్రామాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని పేదరికం రూపుమాపే సాధనం విద్య అని విద్యతోనే అభివృద్ధి ఉంటుందనే సంకల్పం తో దారితెన్ను లేని మారు మూల పల్లెల్లో ఈ విద్యా సంవత్సరం సుమారు 1500 మంది చిన్నారులకు ఈ బ్యాగుల కిట్లను అందజేశామని అన్నారు.ఈరోజు చర్ల మండలం లోని బూరుగుపాడు, చింతగుప్ప, ఆర్ కొత్తగూడెం గ్రామాలతో పాటు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెం లో సైతం చిన్నారులకు ఈరోజు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మేము సమాజ



శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని మేము చేస్తున్న సేవలు కనీసం ఒక్క కుటుంబం లో వెలుగులు నింపినా చాలని, ఇలా ప్రతి కుటుంబం లో మార్పులు వస్తే జన్మనిచ్చిన నేలకు సేవలు చేశామనే మా సంకల్పం నెరవేరుతుందని కేవలం విద్య ద్వారానే పురోగతి ఉంటుందని ఒక పేదవాన్ని ఉన్నతునిగా చేసే సాధనం విద్య మాత్రమే నని అన్నారు.సమాజ సేవే లక్ష్యం గా సాగుతున్న మా సేవా ప్రపంచం లో ఎంతో మంది ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ తరిస్తున్నారని నిజంగా హరిజన గిరిజన పల్లెల్లో ప్రతినిత్యం శ్రీనృసింహా భక్త కుటుంబం చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు.ఇంత చక్కని సేవలు మన్యం లో అందిస్తున్న సంస్థ సభ్యులకు మన్యం బిడ్డలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ను, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ,




పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో నిలిపి వేసిన వారికి మరో అవకాశం కల్పిస్తూ 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ పని చేస్తుందని అన్నారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ స్కూల్ 10వ తరగతి, 15 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లభిస్తుందని అన్నారు.ఓపెన్ స్కూల్ నందు తరగతులు సెలవు దినాల్లో ఉంటాయని, రెగ్యులర్ గా బయట పనులు చేసుకుంటూ చదువుకోవచ్చని,10వ తరగతి ఫీజు 1500, ఇంటర్ ఫీజు 1800 రూపాయల లోపు ఉంటుందని అన్నారు. ఈ ఫీజుతో పాఠ్య పుస్తకాలను సైతం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు.ఆసక్తి గలవారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఈ బుక్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు,అడల్ట్ ఎడ్యుకేషన్ డి.డి.అనిల్,సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి,జూలై 7,ప్రజా జ్యోతి:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని ఒడ్డుబజార్ ప్రాంతంలో ఇంటింటి సర్వే నిర్వహించిన అనంతరం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక వైద్య సిబ్బందితో కలిసి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 50 మంది రోగులను పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ు వర్షాకాలంలో వినియోగంలో లేని గిన్నెలు, తొట్లు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా తొలగించుకోవాలని, ఇంటి పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి ఆధారం అని సూచించారు. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ప్రతినెలా ఉపకేంద్రాలలో పరీక్షలు చేయించుకోవాలని, మందులు క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెచ్ఎస్ ప్రకాశ్ రావు, ఎంఎల్ఎచ్పీ సోనియా, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఆశా కార్యకర్తలు నాగమణి, బేబీ, కరుణ దితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించాలి

– మండల విద్యాధికారి సౌకత్ అలీ

లింగంపేట (ప్రజాజ్యోతి): లింగంపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల కొండాపూర్, ప్రభుత్వ డి.యన్. టి కొండాపూర్ తాండ మరియు లింగంపేట్ బాలికల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి షౌకత్ అలీ బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ తో కలిసి సందర్శించారు. పాఠశాలలోని అన్ని రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ మరియు యుడైస్ ప్లేస్ లో ఉన్న విద్యార్థుల సంఖ్య వెరిఫికేషన్ చేశారు. వంట వస్తువుల స్టాక్ రిజిస్టర్ వస్తువుల నాణ్యత పరిశీలించారు. భోజన వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల తల్లిదండ్రులు మీటింగ్ నిర్వహణ ఎజెండా అంశాలు హాజరు పరిశీలించారు. ప్రతి రోజు లైబ్రరీ లో బుక్స్ చదవాలని , అన్ని రంగాలలో విద్యార్థులు ఎదగాలంటే చదువు ఒకటే మార్గం అని విద్యార్థులకు సూచించారు. వంట పాత్రలు శుభ్రత, వంట చేసే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలపడం జరిగింది.అనంతరం ఎప్. యల్. యన్ కార్యక్రమంలో భాగంగా 2,3వ తరగతుల తెలుగు క్లాస్ రూమ్ టీచింగ్ అబ్సర్వేషన్ చెయ్యడం జరిగింది.వెనుక పడిన విద్యార్థులకు ప్రతేక శ్రద్ద తీసుకోవాలని తెల్పినారు.కార్యక్రమములో ఉపాధ్యాయులు సంధ్యారాణి,గోవర్ధన్ లాల్, దుప్యా రాథోడ్ ప్రశాంత్, సతీష్ శైలజ పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

మొదటిపేజీ తరువాయి..

జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్, పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు- అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

## దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ, దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞానపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో



విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని తెలిపారు. పార్లమెంటు- ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్టు- చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఇదిలావుంటే భారత్-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరగ్గా.. ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూఢిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

# యెన్కెపల్లి గోశాల ఏర్పాటులో సర్కారు మొండివైఖరి

## రైతులకు అందని సరైన పరిహారం



- ఆవేదన చెందుతున్న భూములు కోల్పోయిన రైతులు
- పరిహారం మొత్తాన్ని పెంచాలని బాధితుల డిమాండ్
- భూములను ఇప్పటికే స్వాధీనం రెవెన్యూ అధికారులు
- న్యాయం చేస్తానని మొఖం చాటేసిన ఎమ్మెల్యే యాదయ్య
- హటాత్తుగా నేడు ఆ భుములలో ఎమ్మెల్యే భూమి పూజ
- విషయం తెలుసుకొని ఆందోళనలకు దిగిన రైతులు
- కాపాడుతానని హామీ ఇచ్చిన కాంగ్రెస్సే మోసగించిందని ఆవేదన
- పేదల బతుకులో చీకటి నింపుతుందని పలువురి విమర్శలు
- ఎమ్మెల్యే తీరుపై రైతుల ఆగ్రహం సర్వత్రా విమర్శలు



మొయినాబాద్, జూలై 07(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లిలో గోశాల ఏర్పాటు విషయంలో సర్కారు మొండిగా ముందుకెళ్తోంది. సర్వే నెంబర్ 180లో 99.14 ఎకరాలను రెవెన్యూ అధికారులు.. ఇప్పటికే స్వాధీనం చేసుకోగా సోమవారం పోలీసు పహారాలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, భూమి పూజ చేశారు. అధికారులు వెంటనే జేసీబీలతో పనులు మొదలు పెట్టగా విషయం తెలుసుకున్న రైతులు పనులు ఆపే ప్రయత్నం చేశారు. కానీ, వారిని పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. ఈ క్రమంలో



పోలీసులు, బాధితులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇందుకు నిరసనగా ధర్నాకు దిగిన రైతులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను ఎలాంటి పరిహారం ఇవ్వకుండా ఎలా గుంజుకుంటారని ప్రశ్నించారు. తమ తాతల కాలం నుంచి రాళ్లు, రప్పలు, గుట్టలుగా ఉన్న భూములను చక్కగా చేస్తే... ఇప్పుడు గద్ద ఎత్కపోయినట్టు మాయం చేస్తున్నారని మండిపడ్డారు. నేతలు, అధికారులు న్యాయం చేయమంటే దౌర్జన్యం చేస్తున్నారని, పోలీసులు కొట్టడమే కాదు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వాపోయారు. భూమికి భూమి, లేదా ఎకరాకు 1000 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్ కుమార్, ఎకరాకు 300 గజాల స్థలం మాత్రమే ఇస్తామని, అంతకుమించి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. ఏం చేసినా... పనులు మాత్రం ఆపేది లేదని స్పష్టం చేశారు.

### నెల రోజులుగా ఆందోళన

యెన్కెపల్లి రెవెన్యూలోని 180 సర్వే నంబర్‌లో 99.14 ఎకరాల భూమిని ప్రభుత్వం గోశాలకు కేటాయిస్తామని ప్రకటించడంతో 50 రైతు కుటుంబాలు నెల రోజులుగా ఆందోళన చేస్తున్నాయి. అయితే రైతులు ఈ భూమిని 70 ఏండ్లుగా సాగు చేసుకుంటున్నా.. రికార్డుల్లో మాత్రం ప్రభుత్వ భూమిగా నమోదవుతూ వచ్చింది. కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత రెవెన్యూ అధికారులు.. 7 నెలల కింద ప్రభుత్వ భూమిగా సూచిక బోర్డు పాతారు. దీంతో ఆందోళన చెందిన రైతులు ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆశ్రయించగా..



ఆయన ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, జూన్ 3న కలెక్టర్ నారాయణరెడ్డి, హెచ్ఎం డీఏ కమిషనర్ సర్ఫరాజు, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ భూములను పరిశీలించి.. గోశాలకు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. బాధిత రైతులు భూములే తమకు ఆధారణమని, వీటిని లాక్కొని తమ పొట్ట కొట్టొద్దని కలెక్టర్ను వేడుకోగా.. ఏమైనా డిమాండ్లు ఆర్డీవోకు చెప్పుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు జూన్ 4న మొయినాబాద్ తహసీల్దార్ ఆఫీసులో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్ కుమార్ రైతులతో చర్చలు జరిపి... ఎకరాకు 250 గజాల స్థలం ఇస్తామని చెప్పారు. ఇందుకు ఒప్పుకోని రైతులు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, కనీసం 1000 గజాల స్థలం ఇవ్వాలని కోరారు.

### ఆదుకుంటానని చెప్పి.. ఆగం చేసిన ఎమ్మెల్యే

ఈ ఇష్యూ మొదలైనప్పటి నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య రైతులను ఆదుకుంటామని చెబుతూ వస్తున్నారు. భూములకు పట్టాలివ్వడం సాధ్యం కాకుంటే ఎకరాకు 1000 గజాల స్థలం, గోశాలలో ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని జూన్ 20న కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. అయితే సర్కారు 250 గజాల స్థలం ఇవ్వాలని నిర్ణయించిందని చెప్పిన కలెక్టర్... వెయ్యి గజాల డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ రైతులు భూముల్లోకి వెళ్లకుండా పోలీసులను కాపలా ఉంచడంతో జూన్ 27న బాధితులు ఎమ్మెల్యే దగ్గరికి వచ్చారు. దీంతో ఆయన కలెక్టర్కు ఫోన్ చేసి రైతులకు న్యాయం జరిగే వరకు భూముల వద్దకు వెళ్లొద్దని సూచించారు. కానీ, ప్రభుత్వం నుంచి ఆదేశాలున్నాయని కలెక్టర్ బదులివ్వడంతో రైతులను వెంటపెట్టుకొని కలెక్టరేట్కు వెళ్లారు. కనీసం 500 గజాలైనా ఇవ్వాలని కోరగా.. 250కి మించి ఇవ్వలేమని కలెక్టర్ తేల్చిచెప్పారు. తర్వాత మూడు రోజుల కింద(జులై 5) హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారులు 200 మంది పోలీసు పహారాలో సర్వే పూర్తి చేశారు. రైతులు అక్కడికి వెళ్లే ప్రయత్నం చేసినా.. పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్డీవో చంద్రకళ ప్రభుత్వ అనుమతితో ఎకరాకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు కలెక్టర్ సిద్ధంగా ఉన్నారని, రైతులు ఒప్పుకొంటే 300 గజాల స్థలం ఇచ్చి ఒక్కరోజులోనే ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. కట్చేస్తే.. సోమవారం ఎమ్మెల్యే యాదయ్య స్వయంగా భూమి చేసి పనులు మొదలు పెట్టారు. దీంతో కొందరు రైతులు ఆదుకుంటాడనుకుంటే ఆగం చేసిండని ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డారు.

### న్యాయం చేయాలి



ఏండ్లుగా ఈ భూములే మాకు బతుకు దెరువు. ఇన్నాళ్లు ఈ భూముల్లో పంటలు వేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నం. ఇప్పుడు పోమ్మంటే ఏడికి పోవాలె. జాగతో పాటు పరిహారం, గోశాలలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇయ్యాలె. సర్కారు న్యాయం చేయకుంటే ఆగమైపోతం.

**- న్యాలటి కమలమ్మ యెన్కెపల్లి**

### న్యాయం చేస్తానని పత్తా లేని ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కాలే యాదయ్య న్యాయం చేస్తానని చెప్పి పత్తా లేకుండా పోయిండు. ఇవాళ పొద్దుగల్ల 7.30 గంటలకు వచ్చి రైతులతో మాట్లాడుతనని చెప్పిండు.. కానీ, అంతకంటే ముందే వచ్చి భూమి పూజ చేసి పోయిండు. జేసీబీలతో చేస్తున్న పనులను అడ్డుకుంటే పోలీసులు కేసులు పెడుతామని బెదిరిస్తున్నరు. ఎవరికి చెప్పుకోవాలె

**- డప్పు రమేశ్ యెన్కెపల్లి**

### నట్టేట ముంచిన సర్కారు



నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్లుంది కాంగ్రెస్ సర్కారు తీరు. న్యాయం జరుగుతుందని నమ్మి ఓట్లేస్తే అధికారంలోకి వచ్చినంక నట్టేట ముంచుతున్నరు. తాతలు, తండ్రుల నుంచి ఈ భూమిని సాగుచేసుకుంటున్నం. ఇప్పుడు 300 గజాలు ఇస్తం.. ఖాళీ చేయిమంటున్రు. కనీసం వెయ్యి గజాల జాగైనా ఇయ్యాలె. లేకుంటే బతుకుదెరువు లేకుండ పోతది.

**- చాకలి భిక్షపతి,యెన్కెపల్లి**

## ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయడం లో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేష్

సంగారెడ్డి , జూలై 8, ప్రజా జ్యోతి ప్రతినిధి: భారత విద్యార్థి ఫెడరేషన్ %ాఖీ×% సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్



కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గత ఆరు సంవత్సరాల కాలంగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ 8000 కోట్ల బకాయిలు విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేష్ మాట్లాడుతూఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అది ఎవరి బిక్ష కాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని ఈ సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉండటం ద్వారానే ఈ సమాజాభివృద్ధి సాధిస్తుంది అన్నారు.గత ఆరు సంవత్సరాల నుండి 8000 కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈరాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన విద్యార్థులకు స్కాలర్షిప్స్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంతేకాకుండా భారత దేశంలోనే విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం అన్నారు ప్రజా పాలన పేరు తో మాయమాటలు చెప్పుతూ కాలం గడుపుతుందన్నారు అదేవిధంగా స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయి. ఈ సమస్యపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు .సకాలంలో స్కాలర్షిప్స్ రాక విద్యార్థుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ సకాలంలో చెల్లించకపోతే, విద్యార్థులు తమ కళాశాల ఫీజులను స్వంతంగా చెల్లించలేక, విద్యను మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుంది. సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఆలస్యం కావడంతో లక్షలాది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు అప్పులు తీసుకోవడం లేదా పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేయడం వంటి కఠిన ఎంపికలను ఎదుర్కొన్నారు, ఇది వారి విద్యా నాణ్యతను దెబ్బతీసింది. ఇది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరిని స్పష్టంగా కనిపిస్తుందన్నరు.

ఈప్రభుత్వం ఈ స్కాలర్షిప్‌లను విడుదలలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. ఇది ప్రభుత్వం యొక్క నీతి లేని రాజకీయ వైఖరిని బహిర్గతం చేస్తుంది అన్నారు.విద్యా సంస్థలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు సకాలంలో చెల్లించకపోతే, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు ఆర్థిక సంక్షోభంలో కొరిగిపోతాయి. ఇది విద్యా నాణ్యతను దెబ్బతీస్తుంది, ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం అవుతాయి, మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి స్తంభిస్తుంది. ఈ విధంగా, ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యా వ్యవస్థ మొత్తాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తుంది.అంతేకాక సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయి. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఎక్కువగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం తీసుకురావడం జరిగింది. కానీ నిధులు ఆలస్యం అవడం వల్ల ఈ విద్యార్థులు విద్యా అవకాశాలను కోల్పోతారు, ఇది సామాజిక ఎదుగుదలను అడ్డుకుంటుంది. ఇది ప్రభుత్వం యొక్క సామాజిక న్యాయ హామీలను ఒక ఊహాజనిత ఆలోచనగా మార్చేస్తుంది. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం అనేది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం, అసమర్థత,స్పష్టంగా కనబడుతుందని అన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టీ అర్జున్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సాక్షి , నాయకులు హరీష్ అనిల్ రమేష్ ,సాయి , సంధ్య రాణి లావణ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967